WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 09 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 99
పేజీలు: 08 | వెల: రూ.2:00




## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్8(సాక్ష్యం): వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల

మిగతా 2 లో..



## కేటీఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణ

హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జైలుకు వెళ్లకుండా సీఎం రేవంత్‌రెడ్డే కాపాడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇంతకాలం అయినా కేసులు పెట్టి ఎందుకు విచారించడం లేదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల

మిగతా 2 లో..

# ఉరి పడింది

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు



హైదరాబాద్,ఏప్రిల్9(సాక్ష్యం): దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు.

మిగతా 3 లో..

## పేలుళ్ల కేసులో ఎన్ఐఎ ప్రత్యేక కృషి

- తీర్పును స్వాగతించిన ప్రత్యేక లాయర్
- దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు దోషులకు ఉరి
- ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కిషన్ రెడ్డి
- జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా?
- హైకోర్టు తీర్పును స్వాగతించిన రాజాసింగ్

హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): హైకోర్టు తీర్పుపై ఎన్ఐఏ స్పెషల్ పీపీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ కేసులో ఐదు మంది నిందితులను దోషులుగా గుర్తిస్తూ ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష విధించిందని తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించిందన్నారు. కేసులో 150 మంది సాక్షులను న్యాయస్థానంలో స్టేట్‌మెంట్లు- ఇప్పించామని.. ఇందులో -టె-క్నికల్ ఎవిడెన్స్ , సాక్షుల స్టేట్‌మంట్‌లను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీంతో ఐదు మందికి ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష ఖరారు చేసిందన్నారు. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల ఘటనలో దాదాపు 17 మంది మృతి చెందగా.. 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ కేసుపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ఎన్ఐఏ... 2016లో ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధించింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును

మిగతా 4 లో..

## యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ

### 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను

మిగతా 3 లో..

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

- స్లాట్ రిజిస్ట్రేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- 2 కార్యాలయాల్లో ఏప్రిల్ 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన

మిగతా 2 లో..



## మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి



- పటేల్ సిద్ధాంతానికి.. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం వ్యతిరేకం
- జాతీయ నేతలపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల కుట్రలు
- పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు
- కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం

అహ్మదాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు.బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్‌ఎస్‌ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోక

మిగతా 2 లో..

## ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

### 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బీఆర్ఎస్

- టీడీపీ తరవాత తమదే సీనియర్ పార్టీ
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కేసీఆర్‌పై కేసులు పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం!
- రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం
- బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి
- రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ

మిగతా 2 లో..

తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది.



## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం



- పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు
- ప్రమాదం ఇంత తీవ్రంగా ఉందనుకోలేదు
- అకీరా బర్త్‌డే రోజే ఇలా జరగడం విచారకరం
- కుమారుడికి గాయాలపై పవన్ వెల్లడి
- పవన్ కళ్యాణ్‌కు ప్రధాని మోడీ ఫోన్
- కొడుకు ప్రమాద ఘటనపై ఆరా
- ధైర్యంగా ఉండాలని అభయం
- పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి
- సిఎం చంద్రబాబు సహా ప్రముఖుల సందేశం
- క్షేమంగానే ఉన్నాడంటూ స్పందించన చిరంజీవి

అమరావతి,ఏప్రిల్8(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్

మిగతా 4 లో..

## దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల వివక్ష

- బీసీలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం
- పూలే విగ్రహ ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రకటన చేయాలి
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం

మిగతా 3 లో..

## సంపాదకీయం

### అప్పులతో ఎంతకాలమీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబిరించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగమించేవి. కనీస మౌళిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

### తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

## బిల్లులు తొక్కిపెట్టడం పట్ల తీవ్ర అసహనం
## బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
## తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట

న్యూఢిల్లీ,ఏప్రిల్8(సాక్ష్యం): తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు- తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

### మంచు ఫ్యామిలీలో మరోసారి విభేదాలు

హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): మరోసారి మంచు ఫ్యామిలీలో విభేదాలు భగ్గుమన్నాయి. మంచు ఫ్యామిలీలోని సభ్యులు మరోసారి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్‌లో సోదరుడు మంచు విష్ణుపై మంచు మనోజ్ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె బర్త్ డే నేపథ్యంలో తన కుటుంబం రాజస్థాన్ వెళ్లిందని.. ఆ సమయంలో తన ఇల్లు ధ్వంసం చేశారని తన ఫిర్యాదులో మంచు మనోజ్ పేర్కొన్నారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కారుతోపాటు వస్తువులను సైతం దొంగిలిం చాడని తెలిపారు. జల్‌పల్లిలోని ఇంటిలో సైతం 150 మంది చొరబడి విధ్వంసం సృష్టించారని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. తన ఇంటిలోని విలువైన వస్తువులతోపాటు కార్లను కూడా ఎత్తుకొని వెళ్లారని మంచు మనోజ్ స్పష్టం చేశారు. అయితే తన ఇంటి నుంచి చోరీ అయిన కార్లు విష్ణు కార్యాలయంలో లభ్యమైనాయని పేర్కొన్నారు. తన ఇంట్లోకి గోడలు దూకి వచ్చి కార్లను ఎత్తుకొని వెళ్లారని చెప్పారు.



# మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు.

మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ
# ఉత్సవాలు



మొదటిపేజీ తరువాయి..

కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు.




ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

మొదటిపేజీ తరువాయి..

చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ- వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## కేటీఆర్ అరెస్ట్ కాకుండా రేవంత్ అడ్డుపుల్ల

మొదటిపేజీ తరువాయి..

చేశారు.కేటీఆర్, రేవంత్ ఏకమై భాజపాను దెబ్బతీసేందుకు మళ్లీ కుట్రలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పై చెన్నైలో జరిగిన సమావేశానికి కేటీఆర్, రేవంత్ రెడ్డి కలిసే వెళ్లారు. హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే సమావేశానికీ ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్,



భారాస ఎంపీలతో ఓటు వేయించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ కలిసే మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధమయ్యారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్‌ను కాపాడేందుకే కేటీఆర్ భారాస అభ్యర్థిని బరిలోకి దించలేదు. తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు. హెచ్‌సీయూ భూములపై సీబీఐ విచారణకు సిద్ధమా? భూదందా, అవినీతిపరులపై ఉక్కుపాదం మోపే మోదీ సర్కార్ కేంద్రంలో ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి..

అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది.



హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స।గషసశషు.ష।శెగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు-ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు- మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్-రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు- అందుబాటు-లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట - సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

# ఉరి పడింది

మొదటిపేజీ తరువాయి..

ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



## యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ



మొదటిపేజీ తరువాయి..

గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల వివక్ష

మొదటిపేజీ తరువాయి..

మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ




తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని ఆరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు.

## తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్8(సాక్ష్యం): తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర–ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు– పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.




**nivara శాఖ మూసివేతకు బహిరంగ ప్రకటన**

10 జూలై, 2025 నుండి ఈ క్రింది శాఖను మూసివేసి, క్రింద పేర్కొన్న కొత్త ప్రదేశానికి మార్చాలని యాజమాన్యం నిర్ణయించిందని మా కస్టమర్లకు మరియు ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాము.

| | |
|---|---|
| మూసివేసే శాఖ చిరునామా | 1-278, 2వ అంతస్తు, వినాయక్ నగర్ రోడ్ నెం. 2, బస్ డిపో ఎదురుగా, మేడ్చల్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్ - 501401. |
| కొత్త ప్రదేశం యొక్క చిరునామా | 2వ అంతస్తు, ఎంఐజిహెచ్-14, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్ ఆర్ షాపింగ్ మాల్ పక్కన, మేడ్చల్- 501401, తెలంగాణ. |

ఈ విషయంలో కలిగిన అసౌకర్యానికి మేము తీవ్రంగా చింతిస్తున్నాము మరియు మా విలువైన కస్టమర్ దయచేసి మాతో సహకరించాలని మరియు ఏవైనా సమాచారం/ప్రశ్నల కోసం కొత్త ప్రదేశంలో ఉన్న బ్రాంచ్‌ను సంప్రదించాలని కోరుతున్నాము.

నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
22,23,24,25/101/3, 3వ అంతస్తు, బిఎన్ఆర్ కాంప్లెక్స్,
శ్రీ రామ లేఅవుట్, జె.పి. నగర్, 7వ ఫేజ్, బెంగళూరు - 560078,
CIN: U65922KA2014PLC077547, ఫోన్: +91 8026552822/77
ఇ–మెయిల్: contact@nivarahousing.com
వెబ్‌సైట్: www.nivarahousing.com

**ఫారం నెం. యుఆర్‌సి–2**

చట్టంలోని చాప్టర్–XXI యొక్క పార్ట్–I క్రింద రిజిస్ట్రేషన్ గురించి తెలియజేస్తూ ప్రకటన (కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 374(బి)ను మరియు కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం గల) రూల్స్, 2014లోని రూల్ 4(1)ను అనుసరిస్తూ).

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 లోని సబ్–సెక్షన్ (2) ప్రకారం, దీని ప్రకారం పదిహేను రోజుల తర్వాత కానీ ఇకపై ముప్పై రోజుల గడువు ముగిసేలోపు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA)లోని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC)లోని రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదించబడింది, మెస్సర్స్ సావంటిస్ సొల్యూషన్స్ ఒక భాగస్వామ్య సంస్థను 2013లోని యొక్క చాప్టర్- XXI లోని పార్ట్ -I క్రింద, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా నమోదు చేసుకోవచ్చు.
2. కంపెనీ యొక్క ప్రధాన అంశములు ఈ క్రింది విధముగా ఉన్నవి.
1) కంపెనీల చట్టం, 2013 లోని పార్ట్ -1 నిబంధనల ప్రకారం భాగస్వామ్య సంస్థను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చడం ద్వారా, భాగస్వామ్య సంస్థ అయిన మెస్సర్స్ సావంటిస్ సొల్యూషన్స్ యొక్క అన్ని ఆస్తులు, అప్పులు, పని అనుభవ ధృవీకరణ పత్రాలు, ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర రిజిస్ట్రేషన్లు లేదా లైసెన్స్‌లను స్వాధీనం చేసుకోవడం.
2) కంపెనీ యొక్క లక్ష్యాలు అన్ని రకాల వ్యాపార సేవలు & అమ్మకాలు, హెచ్‌ఆర్ & టెక్నాలజీ సేవలు & అమ్మకాలు, మార్కెటింగ్ సేవలు & అమ్మకాలు, ఉత్పత్తి సేవలు & అమ్మకాలు, కన్సల్టింగ్ సేవలు & అమ్మకాలు, శిక్షణ సేవలు మరియు అమ్మకాలు, ట్రేడింగ్, EXIM ట్రేడ్, పరిశోధన మరియు విశ్లేషణ సేవలు, ఆర్ & డి సేవలు, ఫైనాన్స్ & అకౌంటింగ్ సేవలు, లీగల్ సర్వీసెస్, అమ్మకాలు, నాణ్యత ఆడిట్ & తనిఖీ సేవలు, ఇంజనీరింగ్ సేవలు మరియు ఇతర సంబంధిత సేవలు.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని 5-55/2, రోడ్ నెం-1, ఆదర్శ్ నగర్ కాలనీ శేరిలింగంపల్లి, రంగారెడ్డి 500019, తెలంగాణ, ఇండియా వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేసుకోనవచ్చును.
4. ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా సదరు దరఖాస్తుపై ఎవరైన వ్యక్తికి అభ్యంతరములున్నచో వారి అభ్యంతరములను వ్రాత పూర్వకముగా రిజిస్ట్రార్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్-5 ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యాణ), పిన్ కోడ్-122050 వారికి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా దాఖలు చేస్తూ, ఒక కాపీని కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయములో కూడా దాఖలు చేయవలెను.

దరఖాస్తుదారు పేరు
మెస్సర్స్ సావంటీస్ సొల్యూషన్స్
గోర్తి భారతి
భాగస్వామి
తేది: 08 ఏప్రిల్, 2025

**IndusInd Bank ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
నెం. 1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్ధన చాంబర్స్, బేగంపేట్, హైదరాబాద్-500016. ఫోన్: (040) 40916229.

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము)లోని సెక్షన్ [illegible] సికింద్రాబాద్-500011. (5) శ్రీ సాయినాథ్ గౌడ్ మల్కాపురం భర్త జేమ్స్ జాన్సన్, 18-507/ఎ, 1వ అంతస్తు, మల్లికార్జున నగర్, మల్కాజ్‌గిరి, తెలంగాణ-500047 వారిని నోటీసులో తెలిపిన బ్యాంకుల బకాయి మొత్తం 28.02.2025 నాటికి మంజూరు చేయబడిన నిబంధనల ప్రకారం మరిన్ని వడ్డీతో పాటు **రూ. 3,52,35,687.14 (రూపాయలు మూడు కోట్ల యాభై రెండు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఎనభై ఏడు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే)** మరియు ఇతర ధరలు, చార్జీలు మరియు వ్యయములతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. క్రింద తెలిపిన ఆస్తులను బ్యాంకు బకాయిలకు సంబంధించి సెక్యూర్ చేసినారు.

**మంజూరు చేసిన సదుపాయముల వివరములు/వివరణ**

| క్ర.సం. | రుణ ఖాతా నంబర్లతో సదుపాయ స్వభావము | మొత్తం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1. | నగదు రుణము, రుణ ఖాతా నం. 650014133357 | 260.00 |
| 2. | లాంగ్ టర్మ్ రుణము, రుణ ఖాతా నెం. 510003491274 | 121.33 |
| | మొత్తం | 381.33 |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరములు:** (తనఖా ఆస్తులు): ప్రస్తుత ఆస్తుల హైపోథికేషన్ పై మొదటి మరియు ప్రత్యేక ఛార్జ్.
**కొల్లెటరల్ సెక్యూరిటీ: మెస్సర్స్ బిగ్ లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఆస్తి (సేల్ డీడ్ నెం. 896 ఆఫ్ 2020 తేదీ: 18.06.2020).** సికింద్రాబాద్, సరోజిని దేవి రోడ్, మున్సిపల్ నెంలు. 1-2-166 నుండి 193 (పాత నెం. 91)లో పూర్తి చేయని అద్దె ఇంటి భాగం మరియు యాజమాన్య ప్రాతిపదికన భూమిలో విభజించబడని దామాషా వాటా అంతా "భువన టవర్స్' వాణిజ్య కాంప్లెక్స్ సూపర్ స్ట్రక్చర్ ఆవరణలో ఉంది, కార్యాలయ నెంలు. 216 & 217లోని రెండవ అంతస్తు విస్తీర్ణము 3198 చ॥అ॥లు (20% కామన్ ఏరియాతో కలుపుకొని), 20 చ॥గ॥లు లేదా 16.72 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి, సేల్ డీడ్ కు జతచేయబడిన మరియు దానిలో వివరించబడిన పథకానికి అనుగుణంగా, పిటిఐఎన్ నెం. 1180115545 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఆఫీస్ నెం. 215, తూర్పు: 8'-0" వెల్పు ప్యాసేజ్, పడమర: ఖాళీ ప్రదేశం.

**28.02.2025 నాటికి ప్రకటన**

| రుణ వివరములు | రావలసిన అసలు | రావలసిన వడ్డీ | మొత్తం (రూపాయలు) |
|---|---|---|---|
| క్యాష్ క్రెడిట్ | రూ. 2,34,08,316.8 | రూ. 9,71,466.46 | రూ. 2,43,79,783.26 |
| టర్మ్ లోన్ | రూ. 98,00,000.24 | రూ. 10,55,903.64 | రూ. 1,08,55,903.88 |
| | | మొత్తం | రూ. 3,52,35,687.14 |

మొత్తం రావలసిన బకాయి తేది: 28.02.2025 నాటికి రూ. 3,52,35,687.14 (రూపాయలు మూడు కోట్ల యాభై రెండు లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఎనభై ఏడు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) + డాక్యుమెంటు రేటు ప్రకారం తేది: 01.03.2025 నుండి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములు అదనము.
తేది: 02.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

**Union Bank జహీరాబాద్ (10531)**
మెయిన్ రోడ్, జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా-502220
ఫోన్ నెం. 9985787678

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**
తేది: 03.03.2025

[illegible]

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
శ్రీ గొర్రె నవాజ్ రెడ్డి & శ్రీ గొర్రె దత్తా రెడిలకు చెందియుండి సంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం జహీరాబాద్ మం॥ & మున్సిపాలిటీ, అల్లీపూర్ గ్రా॥ & గ్రా॥ పంచాయతీ (ఇంతకుముందు), వెంకట్రమణ నగర్ కాలనీ వద్ద ఎల్‌పి నెం. 17/17, సర్వే నెం. 64/ఎ/3లో భూమి విస్తీర్ణము 146.66 చ॥గ॥లు కలిగిన ప్లాట్ నెం. 51లో గల 543.75 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస భవనము యావదాస్తి. **సరిహద్దులు: స్థలం ప్రకారం:** ఉత్తరం: ప్లాట్ నెం. 50లోని గృహము, దక్షిణం: ప్లాట్ నెం. 52లోని గృహము, తూర్పు: ప్లాట్ నెం. 53 & ఖాళీ ప్రదేశం, పడమర: 20'-00' వెడల్పు రోడ్డు, **డాక్యుమెంట్ ప్రకారం:** ఉత్తరం: ప్లాట్ నెం. 50, దక్షిణం: ప్లాట్ నెం. 52, తూర్పు: ప్లాట్ నెం. 53 & ఖాళీ ప్రదేశం, పడమర: 20'-00' వెడల్పు రోడ్డు.
ప్రదేశం: జహీరాబాద్ అధీకృత అధికారి,
తేది: 09.04.2025, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**Union Bank బ్రాంచ్ పేరు-న్యూ టౌన్ కామారెడ్డి**
చిరునామా-ఎన్‌జిఓఎస్ కాలనీ, కామారెడ్డి-503111.
ఫోన్ నెం. 9165215153

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**
తేది: 03.03.2025

**దరఖాస్తుదారు(లు): మెర్సీ సాజి భర్త సాజి సాముల్,** ఇం.నెం. ఎంఐజి 2/184, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి-503111. **సహ-దరఖాస్తుదారు(లు): సాజి సాముల్ తండ్రి సాముల్ ఎల్,** ఇం.నెం. ఎంఐజి 2/184, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి-503111.
**సర్/మేడమ్,**
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీమతి మెర్సీ సాజి భర్త సాజి సాముల్‌కు చెందిన ఆస్తి అమ్మకము.**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్, ఎన్‌జిఓఎస్ కాలనీ, కామారెడ్డి-503111, తెలంగాణ వారు తేది: 06.09.2022తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా మిమ్మల్ని బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత [illegible]
ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి అధీకృత అధికారి,
తేది: 09.04.2025, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

[illegible] మర్త్య (రుణగ్రహీత) మరియు శ్రీమతి ముదావత్ మంజుల భర్త ముదావత్ రమేష్ (సహ-రుణగ్రహీత) మరియు శ్రీ ముత్తి కుమార్ తండ్రి ఎం సిద్దరాములు (హామీదారు)ల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ కామారెడ్డి బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి మొత్తం రూ. 12,45,462.42 (రూపాయలు పన్నెండు లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల అరవై రెండు మరియు పైసలు నలభై రెండు మాత్రమే)లను వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై **25.04.2025న** విక్రయించబడును. **రిజర్వు ధర: రూ. 35,27,500/- మరియు బయానా: రూ. 3,52,750/-**
**రుణగ్రహీత: శ్రీ ముదావత్ రమేష్ తండ్రి ముదావత్ మంక్య,** డి.నెం. ఇం.నెం. 1-106/1, బంజేపల్లి గ్రామం, మచ్చారెడ్డి, కామారెడ్డి-503144, మొబైల్: 9848759095. **సహ-రుణగ్రహీత: శ్రీమతి ముదావత్ మంజుల భర్త ముదావత్ రమేష్,** డి.నెం. ఇం.నెం. 1-106/1, బంజేపల్లి గ్రామం, మచ్చారెడ్డి, కామారెడ్డి-503144, మొబైల్: 9848759095. **కో-అబ్లిగెంట్/హామీదారు: శ్రీ ముత్తి కుమార్ తండ్రిఎం సిద్దిరాములు,** ఇం.నెం. 5-8-689 1 అశోక్‌నగర్, కామారెడ్డి, తెలంగాణ రాష్ట్రం-503111, మొబైల్ నెం.: 9490259114.
**చట్టబద్ధంగా తనఖా పెట్టిన ఆస్తి:**
జిల్లా పరిషత్ & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ఎం.సి., ఎం.పి. & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి పరిధిలో, కామారెడ్డి మం॥ & జిల్లా, కామారెడ్డి టౌన్, అశోక్ నగర్ కాలనీ, బ్లాక్ నెం. 8, వార్డు నెం. 5 వద్ద సర్వే నెం. 799/1, ఎల్‌పి నెం. 34/2004, విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: 35.00 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 28 అడుగులు మరియు మొత్తం ఏరియా 980.00 చ॥అ॥లు (108.8 చ॥గ॥లు) దానికి సమానమైన 91.0 చ॥మీ॥లు కలిగిన పడమటి పోర్షన్ యొక్క ఖాళీ ప్లాట్ నెం. 114లో గల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా విస్తీర్ణము 787.0 చ॥అ॥లతో కొత్తగా నిర్మించబడిన ఆర్.సి.సి. రూఫ్డ్ గృహము యావదాస్తి. **ఆస్తి యొక్క సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం.143, దక్షిణం: 40.0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఖాళీ ప్లాట్ నెం. 144లోని మిగిలిన పోర్షన్, పడమర: ఖాళీ ప్లాట్ నెం. 145. **సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు: తెలియలేదు.**
**అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అనగా https://baanknet.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.**
ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి అధీకృత అధికారి,
తేది: 09.04.2025, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద 30/15 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద పైన తెలిపిన తేదీలలో ఇ-వేలము అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లులకు ఇది నోటీసుగా కూడా పరిగణించవలెను.

**Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**పిట్లం బ్రాంచ్**
**నిజామాబాద్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిట్లం బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్** యొక్క అధీకృత అధికారిచే **లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకొని శ్రీ గొల్ల మల్లేష్ తండ్రి సైదులు (రుణగ్రహీత) మరియు శ్రీమతి గొల్ల సుజాత భర్త గొల్ల మహేష్ (సహ-రుణగ్రహీత) మరియు గొర్రె సాయి రెడ్డి తండ్రి జి కిష్టా రెడ్డి (హామీదారు)ల** నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిట్లం బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి మొత్తం రూ. 4,98,496/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై ఆరు మాత్రమే)** మరియు **09.07.2024** వరకు వసూలు చేయబడిన వడ్డీ మరియు దానిపై వడ్డీతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" [illegible]

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి: సిపిఐ

చిట్యాల ఏప్రిల్ 08(సాక్ష్యం):
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్ డీజిల్ పైన రెండు శాతం పన్ను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల కనకదుర్గమ్మ సెంటర్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ



కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనేకమార్లు ధరలు పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడం జరుగుతుందని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తల లాభాల కొరకు ప్రజల పైన పన్నులు వేసి పెట్టుబడిదారులకు లాభాలు కల్పించే చర్యలకు పాల్పడడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా నేడు పరిపాలన చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తక్షణమే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల నాయకులు బొలుగురి లింగయ్య, ఎస్కె షరీఫ్, వెంపటి శ్రీనివాస్, దేశ గాని బాలరాజు, గుండాల సత్తయ్య, పి. దేవేందర్, నర్రా శేఖర్ రెడ్డి జే.స్వామి పాల్గొన్నారు.

## పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి

కోదాడ ఏప్రిల్ 8 (సాక్ష్యం)
యం యస్ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో అక్షయ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి స్కూల్






ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బి.యల్ నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, విశిష్ట అతిథి సీఈఓ ఎస్ఎస్ రావు లు ముందుగా విఘ్నేశ్వరుని విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన గావించారు. వివిధ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమెంటో అందించి, తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బాలాజీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ బాలాజీ, ఉపాధ్యాయులు శిరీష ,ఫాతిమా , విజయలక్ష్మి, మమత, లావణ్య, రమాదేవి కవిత , స్రవంతి, మన్మధరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్)
అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.



మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేలుళ్ల కేసులో ఎన్ఐఎ ప్రత్యేక కృషి

**మొదటిపేజీ తరువాయి..**
హైకోర్టులో నిందితులు సవాల్ చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఐదుగురిని దోషులుగా గుర్తిస్తూ ఉరిశిక్ష విధించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై నిందితులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడానికి 90 రోజులు ఉంటుందని.. ఈ 90 రోజుల్లో అప్పీల్‌కు వెళ్ళక పోతే డెత్ సెంటెన్స్‌ను అమలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ పాకిస్థాన్‌లో తలదాచు కున్నాడని తెలిపారు. శత్రుదేశం పాకిస్థాన్‌లో ఉండడం వలన రియాజ్ భత్కల్‌ను పట్టుకోవడం కష్టం అవుతోందన్నారు. ఎన్ఐఏ సమర్థవంతంగా విచారణ చేసి ఆధారాలు న్యాయస్థానం ముందు పెట్టామన్నారు. నిందితులు దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కంటే ముందే హయత్ నగర్‌లో ట్రయల్ బ్లాస్ట్ చేశారని తెలిపారు.
తమ వాదనలకు ఏకీభవించి ఐదు మంది దోషులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల



ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలెరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు. దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్ష విధించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో 12 ఏళ్ల తరువాత తీర్పు రావడం సంతోషకరమన్నారు. ఎన్ఐఏ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ బాంబ్ బ్లాస్ట్ కేసులో చనిపోయిన వారంతా పేద ప్రజలని తెలిపారు. ఒక మతానికి చెందిన వారంతా ఈ బ్లాస్ట్‌లకు పాల్పడ్డారని మండిపడ్డారు. చనిపోయిన వారిలో అన్ని మతాల వారు ఉన్నారన్నారు. జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా అని ప్రశ్నించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న యాసిన్ బాత్కాల్ ఇంకా దొరక లేదన్నారు. ఉరిశిక్ష కాకుండా ప్రజా కోర్ట్‌లో ఎన్‌కౌంటర్ చేయాలని ఎన్ఐఏ వారిని కోరుతున్నానని.. ఈ మేరకు వారు అనుమతి తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

## సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

• మొదటిపేజీ తరువాయి..
వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు–చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు– సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు– అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలు కావడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలిసారి స్పందంచారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అరకు పర్యటనలో ఉండగా తనకు ఫోన్ వచ్చిందని తెలిపారు. తన కుమారుడు మార్క్ శంకర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం జరిగిందని తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని వివరించారు. అయితే ప్రమాదం తీవ్రత ఇంతలా ఉంటుందని తాను ఊహించలేదని ఆయన స్పష్టం చేశారు. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతాను. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారు. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. సింగపూర్‌లో పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలుసుకున్న ప్రధాని మోదీ ఆయనకు ఫోన్ చేశారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందో తెలుసుకుని మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి ధైర్యం చెప్పారు. సింగపూర్‌లో ఎటువంటి సహాయం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని అ÷–నారు. అయితే శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా సమాచారం ఉంటే తాము తెలియ చేస్తామని అభిమానులకు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన ఈ ఘటనతో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసేన శ్రేణులు ఆందోళనలో ఉండగా.. పవన్ కల్యాణ్ కుమారుడికి గాయాలపై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు.. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడని తెలిపారు.. మార్క్ శంకర్ కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయని చిరంజీవి తెలిపారు. సింగపూఖలోని రివర్‌వాలీ ప్రాంతంలో



వున్న టొమోటో కుకింగ్ స్కూల్‌లో చదువుకుంటున్నాడు .. చిన్న పిల్లలకు వంటల పాఠాలు చెప్పే స్కూల్‌గా పాపులర్ అయ్యింది టొమోటో కుకింగ్ స్కూల్.. అయితే, ఉదయం ఈ స్కూల్‌లో ప్రమాదం చోటు– చేసుకుంది.. అగ్ని ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌తో పాటు మరో 14 మంది చిన్నారులు, నలుగురు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు.. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇక, మన్యం పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన పర్యటనను కుదించుకుని.. హుటాహుటిన విశాఖపట్నం నుంచి సింగపూర్ బయల్దేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.. మరోవైపు.. ఈ ఘటనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి ఆర్కే రోజా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.. ఈ ప్రమాదంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన వైఎస్ జగన్.. సింగపూర్ లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. క్లిష్ట సమయంలో భగవంతుడు ఆయన కుటుంబానికి అండగా ఉండాలని కోరుకున్నారు.. మార్క్ శంకర్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు– ట్వీట్ చేశారు.. మాజీ మంత్రి ఆర్కే రోజా స్పందిస్తూ.. పవన్ కల్యాణ్ చిన్నబాబు మార్క్ శంకర్ ప్రమాద వార్త నా మనసును ఎంతో కలచివేసింది. ఆ చిన్నారి త్వరగా కోలుకొని, దీర్ఘాయుష్, ఆరోగ్యంతో కుటుంబంతో కలసి ఆనందంగా గడపాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అని పేర్కొన్నారు.. మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు– పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదల వరం

శాసనమండలి చైర్మన్‌దగుత్తా సుఖేందర్ రెడ్డి

సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన గుత్తా, వేముల

చిట్యాల ఏప్రిల్ 08(సాక్ష్యం):
సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరం అని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం నాడు





చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుడైన పట్ల జనార్ధన్ ఇంటిలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,నార్మాక్స్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి లతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక భారం తగ్గించాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మా సొంత గ్రామం ఉరుమడ్ల లో ఇప్పటివరకు దాదాపు సిసి రోడ్లు పూర్తి చేశాము ఈ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది 1991లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జన్మభూమి కార్యక్రమం చేపట్టినప్పుడు తొలిసారిగా ఉరుమడ్ల నుండి నేరడ వరకు రోడ్డుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు.అలాగే నకిరేకల్ శాసనసభ్యులు జిల్లా మంత్రి సహకారంతోఉరుమడ్ల గ్రామం నుండి ఎలికట్టే గ్రామం వరకు రోడ్డు పనులకు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు,ఉరుమడ్ల చినకాపర్తి రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో మిగతా రోడ్డు పనులకు పూర్తి చేయడానికి యాభై లక్షల రూపాయలను,అలాగే గ్రామంలో ఊర చెరువు పటేల్ కుంటకు మరమ్మత్తుల కొరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు మొత్తం అభివృద్ధి పనులకు గాను ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి రోడ్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఏ విధంగానైనా గ్రామ అభివృద్ధి చేసుకోవడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, చిట్యాల పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్,సీఐ కైగూరి నాగరాజు, ఎస్ ఐ ఎన్ ధర్మ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జడల చిన్న మల్లయ్య,కోనేటి యాదగిరి, వనమా వెంకటేశ్వర్లు,ఎద్దులపురి కృష్ణ, ఆర్ ఐ



జానీ షరీఫ్,అద్దేల లింగారెడ్డి,అద్దేల నర్సిరెడ్డి,పల్లపు బుద్ధుడు,బట్టు ఐలేష్, చెరుకు సైదులు,యకారి లింగస్వామి,ఆవుల సుందర్, రాజు యాదవ్, పాకాల దినేష్, పాల్గొన్నారు.

## రక్షణ పేరుతో కర్రెగుట్టపై ప్రెషర్ మైన్స్ ఆమర్చి అమాయక ప్రజల ప్రాణాలు బలికొంటున్న సిపిఐ మావోయిస్టులు

కర్రెగుట్ట భద్రత పై పటిష్టమైన చర్యలు చేపడుతున్న ములుగు పోలీస్

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్)
ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలోని దాని ప్రాబల్యం పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయింది , మావోయిస్టు పార్టీకి ప్రజలలో ఎటువంటి ఆదరణ లేదు, ఆ పార్టీ సిద్ధాంతాలను ప్రజలు ఎవరు నమ్మడం లేదు, మావోయిస్టు పార్టీ కేవలం తన ఉనికిని చాటుకోవడానికి, ఆ పార్టీ నాయకుల స్వప్రయోజనాల కోసం ములుగు జిల్లాలోని వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లోని సరిహద్దు కర్రెగుట్ట ఆటవి ప్రాంతంలో మావోయిస్టుల మతిభ్రమించి రక్షణ పేరుతో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశాలలో ప్రెషర్ మైన్స్ పెట్టి వారి ప్రాణాలు బలిగొంటున్నారు. ఈ విధంగా సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి వారు పెట్టిన ప్రెషర్ మైన్స్ వల్ల బలి అవుతున్న అమాయక గిరిజన, గిరిజనేతర ప్రజలపై పోలీస్ ఇన్ఫార్మర్ అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన ప్రెషర్ మైన్స్ వలన కర్రెగుట్ట పైకి పశువులను మెపటం కోసం వెళ్లిన ముకునూర్ పాలెం గ్రామానికి చెందిన మూగ, చెవిటి వ్యక్తి అయినా సోయం పెంటయ్య మరియు వేదురు బొంగుల కోసం వెళ్లిన కొంగల గ్రామానికి ఇల్లందుల ఏసు ఈ ఇద్దరు చనిపోగా, దైవ దర్శనం కోసం వెళ్లిన



చొక్కాల గ్రామానికి చెందిన డర్రా సునీత మరియు చేపల వేటకు వెళ్లిన అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్ మరియు వంట చెరుకు కోసం వెళ్లిన ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి తీవ్రగాయాలపాలైనారు. పౌర హక్కుల సంఘాలు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మావోయిస్టుల చర్యలను ఖండించాలని వారిని కోరడం జరుగుతుంది. ములుగు జిల్లా మరియు బీజాపూర్ జిల్లా సరిహద్దులలోని వివిధ గ్రామాల గిరిజన మరియు గిరిజనేతర ప్రజలు పూర్తిగా అటవీ ఉత్పత్తులపై పశువుల పెంపకం పై ఆధారపడి వారి జీవనం కొనసాగిస్తూ ఉంటారు, వారు నిత్యం తిరిగే ప్రదేశాలలో మావోయిస్టులు ప్రెషర్ మైన్స్ అమర్చి వారి జీవించేహక్కు ను కాలరాస్తున్నారు, సిపిఐ మావోయిస్టులు అమర్చినటువంటి ప్రెషర్ మైన్స్ ను వెంటనే వారు వాటిని తొలగించాలి, సరిహద్దు గ్రామాలలోని ప్రజలు ఎవరు భయపడకూడదు అని ప్రజల భద్రతపై ములుగు పోలీస్ పటిష్టమైన భద్రతపరమైన చర్యలు తీసుకుంటుందని, నిత్యం బాంబు నిర్వీర్యం చేసే బృందాలతో కర్రెగుట్ట పై తనిఖీలు చేస్తూ మావోయిస్టులు అమర్చినట్టువంటి ప్రెషర్ మైన్స్ ఎప్పటికప్పుడు తొలగిస్తుందని, ఎవరికైనా అనుమానాస్పదంగా ఆటవి ప్రాంతంలో మైన్స్ కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ములుగు ఎస్పీ తెలియజేసినారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రామకృష్ణ

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మాపురం గ్రామం కు చెందిన పోలబోయిన రమాదేవి అనే డెలివరీ పేషంట్ కు అత్యవసరం ఏ పాజిటివ్ రక్తం కావాలన్నా విషయం తెలుసుకున్న రామకృష్ణ వెంటనే




ఏటూరునాగారం ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా గంపల శివ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో గంపల శివ, నరేష్, హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేత

భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 08,( సాక్ష్యం న్యూస్ )
మణుగూరు మండలం గుట్ట మల్లారంలో గలశ్రీ చైతన్య పాఠశాలకు చెందిన అరవ తరగతి చదువుతున్న హర్షిత్ ఐ ఎన్ టి ఎస్ ఓ మాథ్స్ విభాగంలో జాతీయస్థాయిలో అత్యున్నతమైన ప్రతిభ కనుపరచి గ్రాండ్




లెవెల్ ప్రైస్ గెలుపొందాడని పాఠశాల ప్రిన్సిపల్ యుగంధర్ తెలిపారు . మంగళవారం మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి ఆధ్వర్యంలో ఈ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ తీసుకోవడం అరుదైన గౌరవం అని ఆయన తెలియజేశారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కాంపిటేషన్ ఎగ్జామ్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని పిల్లలు మాథ్స్, ఫిజిక్స్ ,కెమిస్ట్రీ, ఇంగ్లీష్ ,టాలెంట్ టెస్టులో పాల్గొని బహుమతులు గెలుపొందడం గర్వకారణంగా ఉందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల ఏజీఎం జయ ప్రకాష్, కోఆర్డినేటర్ వెంకట్, అకాడమిక్ గ్రీన్ భాస్కర్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , తదితరులు,పాల్గొన్నారు.

## కార్మికులకు 32 నెలల ఏరియల్ తక్షణమే ఇవ్వాలి..

### సమ్మె ప్రారంభించిన నెల్లూరి .

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 08,(సాక్ష్యం న్యూస్ )
మణుగూరు మున్సిపాలిటీలో పని చేస్తున్నటువంటి కార్మికులకు 32 నెలల ఏరియల్ తక్షణమే ఇవ్వాలని సిపిఎం సీనియర్ నాయకులు




నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రెండో రోజు సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ మున్సిపాలిటీలలో ఏరియల్ డబ్బులు, పీఎఫ్,ఇన్సూరెన్స్ సౌకర్యం సకాలంలో కార్మికులకు అందించాలని అన్నారు .కానీ మణుగూరులో మాత్రం కార్మికులకు ఇవ్వాల్సినటువంటి 32 నెల ఏరియల్ కార్మికులకు మాత్రం గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వట్లేదని కార్మికుల పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఏరియల్స్ ఇవ్వకపోవడం దారుణమని, పని ప్రదేశాలలో పనిచేస్తున్న కార్మికులకు నిత్యవసర వస్తువులు , పనిముట్లు ఇవ్వటంలో కూడా మున్సిపాలిటీ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వైఖరి మార్చుకొని కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళనపోరాటాలు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు బండి రాజేష్,అధ్యక్షులు పల్లపు నాగేశ్వరరావు, నరసింహారావు ,దుర్గయ్య,రమాదేవి,పుల్లయ్య. ఎల్లమ్మ,లక్ష్మీనారాయణ, వేణు,హరీష్ ,చంద్రయ్య,సాయమ్మ, నరసమ్మ,త్రిమూర్తులు,తదితరులు ,పాల్గొన్నారు .

## అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

### మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా లో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతుల పంట




నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మండలాల వారికి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో పర్యటించి రైతులకు అండగా ఉండాలి నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు

# కలం కార్మికులకు కన్నీరు పెట్టించిన ఘనత కేసీఆర్ దే

### -అదే బాటలో రేవంత్ సర్కార్ -పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు
### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

మహబూబ్ నగర్ ప్రతినిధి
సాక్ష్యం ఏప్రిల్ 8:
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జర్నలిస్టులను కన్నీరు పెట్టించిన ఘనత గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి



కేసీఆర్ దే అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సూర్య దినపత్రిక బ్యూరో వరంగల్ శివకుమార్ నేతృత్వంలో వివిధ పత్రికలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో



చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు



కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మొయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఫీక్ ,జిల్లా కార్యనిర్వాహక కమిటి సభ్యులు సుకుమార్ ,రామకృష్ణ ,నరసింహ ఆరగిద్ద అనీల్ కుమార్ ,దాస్ ,దిలీప్ , మల్లికార్జున్ గౌడ్,కృష్ణ యాదవ్, విజయ్ కుమార్. కె ,కృష్ణ కె. ఓం ప్రకాష్,జగదీష్ ,ఇలియాస్,ఎస్ ఆనంద్ బాబు,కామరాజు ,కుమార్. డీ.నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇటుక బట్టిలను తొలగించాలి

### తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలెం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 08,(సాక్ష్యం న్యూస్):
పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలంలో అక్రమ ఇటుక బట్టీలను తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలెం కోటి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనేతరులు అక్రమంగా ఇటుక బట్టిల వ్యాపారాలు నిర్వహిస్తూ అసైన్ మెంట్ భూములు, ఫారెస్ట్ భూములు అటవీ కర్ర , సింగరేణి రోప్ లైన్ ద్వారా హెవి వాటర్ ప్లాంట్ కి వచ్చే బొగ్గును దొంగలిస్తు అక్రమ మార్గాల్లో తరలిస్తూ ఫారెస్ట్ , రెవిన్యూ , పోలీసు డిపార్ట్మెంట్లను మేనేజ్ చేస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటూ ప్రభుత్వానికి జి.ఎస్.టీ కట్టకుండా అక్రమ వ్యాపారం చేస్తున్నారనిఆరోపించారు.అశ్వాపురం ఏజన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు నిర్వహిస్తున్న అక్రమ ఇటుక బట్టిల వ్యాపారాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ దశల వారీగా పోరాటాలను కొనసాగిస్తుందని ఇందులో భాగంగా నేడు అశ్వాపురం మండల మెజిస్ట్రేట్ తహాశీల్దార్ , ఫారెస్ట్ రెంజర్ కి వినతి పత్రాలు అందజేయు కార్యక్రమం నిర్వహించబడు తుందని దీనికి తుడుందెబ్బ జిల్లా, మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఛత్తీస్ ఘడ్, ఒడిసా నుండి వలస కూలీలను రప్పించి చిన్న పిల్లలతో కూడా పని చేయించుకుంటూ ఆదివాసీ హక్కుల్ని, బ్రతుకుల్ని ఛిద్రం



చేస్తున్నారన్నారు. ఇ టుక బట్టీల అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై ఎస్సీ/ ఎస్టీ (1989), సవరణ 2015 చట్టం ప్రకారంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (భద్రాచలం), జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు వీరి అక్రమ వ్యాపారం మూలంగా ఖనిజ సంపద అటవీ, సింగరేణి బొగ్గు దోసుకుపోతూ పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం జరుగుతుందనీ తెలిపారు. ప్రభుత్వం , విజిలెన్స్ విభాగం కూడా ప్రత్యేక దృష్టి సారించిఅక్రమ వ్యాపారం పై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భద్రాచలం కేంద్రంగా ర్యాలీ నిర్వహించి ఐటీడీఏ ఆఫీసుని ముట్టడించి ఆదివాసీ హక్కుల కోసం గళమెత్తుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోదబ్బకట్ల సుమన్, ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్ (ఏ.ఎల్.ఎఫ్)తాటి మధు ,తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొగ్గల నారాయణ,తుడుందెబ్బ, రాష్ట్ర నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్)
తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటపట రఘు అన్నారు. మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు.మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన అకాల వర్షాల వలన వరి . మక్కజొన్న పంట నష్టాన్ని మంగళవారం ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏటూరునాగారం,రోహీర్, అల్లంవారిగణపురం, శంకరాజుపల్లి, వీరపూర్, బాణాజీబంధం, భూటారం, చల్పాక గ్రామాలలోని నష్టపోయిన మక్కజొన్న వరి రైతుల యొక్క పంటలను నాయకులు పరిశీలించారు వరి సాగు రైతులు వారం రోజులలో పంట చేతికి వస్తుందనే లోపు అకాల వర్షం వల్ల పంట తడిసి పూర్తిస్థాయిలో నేల పాలు వరి తడిసిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రైతులు అధైర్య పడవద్దు నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుంది అన్నారు ఎఈఓ,వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లాలని ఏఈఓ అధికారి రాజకుమార్ తో మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క దృష్టి కి తీసుకెళ్తామని హామీ ఇచ్చిన మండల కాంగ్రెస్ బృందం. వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు వ్యవసాయ శాఖ అధికారులకు రైతులకు సందేశమిస్తూ సాటిలైట్,గూగుల్ మ్యాప్ లొకేషన్ ద్వారా పంట నష్టపోయిన రైతులు ఫొటోస్ తీసి పంపించాలని తెలిపారు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి వడ్ల కొనుగోలు సెంటర్ల ద్వారా వడ్లను త్వరగా కొనుగోలు చేసే మార్గం చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల మండల నాయకులు గంపల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

బొల్లారం ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్)
ఇటీవల స్మశాన వాటిక ను డంపింగ్ యార్డ్ గా మారుస్తున్నారని, పలు నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తూ డంపింగ్ యార్డ్ గా మార్చేందుకు ప్రయత్నించడం సరికాదని అన్నారు. హిందూ స్మశాన వాటికలో ఎట్టి పరిస్థితుల్లోను డంపింగ్ యార్డ్ తో పాటు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని అల్వాల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ కు రంగనాథ్ సూచించారు. డంపింగ్ యార్డ్ కోసం కేవలం రెండెకరాల స్థలాన్ని మాత్రమే కేటాయించారని దాదాపు 5 ఎకరాల లో



డంపింగ్ చేయడం సమంజసం కాదని అన్నారు. గత 24 రోజులుగా హిందూ స్మశాన వాటిక ను రక్షించాలంటు కాలనీవాసులు చేస్తున్న ఆందోళన విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలకు డంపింగ్ యార్డ్ మూలంగా సమస్యలు తలెత్తుతున్నట్లు వెంటనే డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలీ రమేష్, డిల్లీ పరమేశ్, జేఏసీ అధ్యక్షులు ఉదయ్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పడాల, మెట్టు రాజశేఖర్ రెడ్డి, వీరేందర్, పుష్పవతి, పెద్ద ఎత్తున స్థానిక కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసన

రాజన్న సిరిసిల్ల జిల్లా
హైదరాబాదులో ముజీతాబ్ అలీ అనే న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా సిరిసిల్ల న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్




జూపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... భారతదేశ వ్యాప్తంగా న్యాయవాదులపై అనేక దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులను అరికట్టల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకువస్తానని హామీ ఇచ్చిందని దాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అడ్వకేట్ ప్రొటక్షన్ బిల్లుకు డ్రాఫ్ట్ బిల్ సిద్ధం అయ్యిందని, ఆ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,అన్నారు. స్వతహాగా న్యాయవాది అయిన మంత్రి శ్రీధర్ బాబు మరియు న్యాయదులకు వెన్నుదన్నుగా ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోని త్వరితగతిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు

### కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్8(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టేందుకు కార్పొరేషన్‌ను ఏర్పాటు– చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కార్పొరేషన్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైస్ ఛైర్మన్‌గా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే సంస్థ సీఈవోగా జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా ఇతర అధికారులను నియమించింది. కంపెనీల చట్టం కింద వందశాతం ప్రత్యేక వాహక సంస్థగా దీన్ని ఏర్పాటు– చేసింది. ఈ మేరకు జలహారతి కార్పొరేషన్‌ను ఏర్పాటు– చేస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం– బనకచర్ల లింకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 80 లక్షల మందికి తాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు.

## అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణం

### వెలగపూడిలో నేడు భూమి పూజ

అమరావతి,ఏప్రిల్8(సాక్ష్యం): రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణం శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు అయింది. బుధవారం ఉదయం శంకుస్థాపనలో భాగంగా భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు.తన ఇంటి నిర్మాణం ద్వారా రాజధాని అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అందులోభాగంగా ఇటీవల అమరావతిలో ఐదు ఎకరాల స్థలాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు భూమి పూజ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి పట్టు– వస్త్రాలు సమర్పించాలని గ్రామస్తులు నిర్ణయించారు. రాజధాని ఉద్యమ సమయంలో తమకు నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. అలాగే అదే సమయంలో ఆమె తన గాజులను దానంగా అందజేశారని రైతులు వివరించారు. ఆ కుటు–ంబానికి తమ గ్రామం ఎంత ఇచ్చినా తక్కువేనని.. ఉడతా భక్తి కింద ఆ దంపతులకు పట్టు– వస్త్రాలు సమర్పిస్తామని వారు పేర్కొన్నారు. 2500 గజాల్లో రాజధాని ఇంటి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కార్యాలయం, నివాసంలోపాటు కారు పార్కింగ్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని సీఎం చంద్రబాబు ఈ ఇంటి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇంకోవైపు.. ఈ నిర్మాణ స్థలాన్ని ఇటీ–వల నారా భువనేశ్వరి సైతం పరిశీలించిన విషయం విదితమే. గతంలో 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతికి మద్దతుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇంటిని సైతం నిర్మించుకున్నారని ఆ పార్టీ నేతలు ఆర్కే రోజు, పేర్ని నాని తదితరులు ప్రకటించారు. రాజధాని అమరావతికి మద్దతుగా ఆయన ఈ నిర్మాణాన్ని చేపట్టారని వివరించారు. అలా ఆ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను ఆ పార్టీ గెలిచుకొంది. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ కొద్ది రోజులకే రాష్ట్రానికి మూడు రాజధానులంటూ వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమం చేపట్టారు. ఆ ఉద్యమం వందల రోజుల పాటు– కొనసాగింది. ఇక 2024లో ఎన్నికల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు మొత్తం 164 స్థానాలకు –కై–వసం చేసుకున్నాయి. అనంతరం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ తర్వాత రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నా సంగతి తెలిసిందే.

## వల్లభనేని వంశీకి మరోమారు రిమాండ్ పొడిగింపు

### 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు

విజయవాడ,ఏప్రిల్8(సాక్ష్యం): సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్‌కు న్యాయస్థానం మరోసారి రిమాండ్ పొడిగించింది అతని కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన కోర్టు ఈనెల 22వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇంకా అరెస్టు కావలసిన ప్రధాన నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు ఒకరు. అతడితోపాటు మరి కొంతమంది విదేశాల్లో ఉన్నారని పోలీసులకు సమాచారం అందింది.ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు ఉండగా.. వంశీ, వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబులను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాళ్లంతా విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్నారు. ఏ–5గా ఉన్న ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగాను గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని కిడ్నాప్ కేసులో పీటీ వారెంటుపై కోర్టులో హాజరుపరచడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ కేసులో రంగాతోపాటు కోట్లుదీ సమాన పాత్ర. సత్యవర్ధన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కోట్లే సేకరించి రంగాతో పంచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వంశీని అరెస్టు చేసిన మరుక్షణమే ఇద్దరూ ఊరు దాటేశారు. రంగా ఇటీవల ఏలూరులో సీఐడీ బృందానికి దొరికిపోయాడు. మిగతా ఆరుగురిలో విశాఖకు చెందిన ఇద్దరు నిందితులు శ్రీకాకుళం వైపు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. నేపాల్లో తలదాచుకున్న కోట్లు–, మరో ముగ్గురు.. అక్కడి నుంచే సన్నిహితులకు ఫోన్ చేసి కేసు విషయాలను, పోలీసుల కదలికలను తెలుసుకుంటున్నట్లు సమాచారం. పక్కా వివరాలు అందగానే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## ప్రజలకు చేరువగా మనమిత్ర

### అందరి ఫోన్‌లలో ఇక వాట్సాప్ సేవలు

అమరావతి,ఏప్రిల్8(సాక్ష్యం): వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటింటికీ 'మనమిత్ర' కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్‌కు కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. వాట్సప్ గవర్నెన్స్‌పై సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు. ప్రతి పౌరుడి ఫోన్‌లో 95523-00009 నంబర్‌ను సచివాలయ సిబ్బంది సేవ్ చేయనున్నారు. ప్రజలకు అవగాహన పెంచేలా ప్రత్యేక కరపత్రం, వీడియో సందేశాన్ని విడుదల చేసింది. తద్వారా ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ఉపయోగించుకునేలా ఐటీ–, రియల్ టైం గవర్నెన్స్ శాఖ ఏర్పాట్లను పూర్తి చేసింది.ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 250కి పైగా సేవలందిస్తోంది. జూన్ నెలకు 500కు పైగా సేవలందించే దిశగా చర్యలు చేపట్టింది. తదుపరి దశలో 1000కిపైగా సేవల కల్పించాలన్నది ప్రభుత్వ అంతిమ లక్ష్యంగా అధికారులు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా వాట్సప్ గవర్నెన్స్‌ను ఐటీ– శాఖ మంత్రి నారా లోకేశ్ అందుబాటు–లోకి తెచ్చారు. మనమిత్ర ఇప్పటికే ప్రజాభిమానం చూరగొంటుందని అధికారులు తెలిపారు. నిరక్షరాస్యుల కోసం వాయిస్ మెసేజ్ ద్వారా పనిచేసేలా ఏఐ ఆధారిత చాట్‌బాట్ ఏర్పాటు చేశారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోనులో మనమిత్ర నంబరును సేవ్ చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# వలంటీర్లను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

**వారికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు లేవు**

**జీతభత్యాల విసయంలోనూ స్పష్టత లేదు**

**గంజాయి సాగు చేయొద్దని గిరిజనులకు పవన్ హితవు**

అరకు,ఏప్రిల్8(సాక్ష్యం): వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు



పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు– తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ–ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ



అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

**పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు**

**రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.**

**రాప్తాడులోలింగమ్మ కుటుంబానికి జగన్ పరామర్శ**

అనంపతురం,ఏప్రిల్8(సాక్ష్యం): రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి



భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు.. లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఇష్టం వచ్చిన స్టేట్‌మొత్తం రాసుకొని.. చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు.. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు.. ఈ




గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు.. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా.. టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు.. ఈ ఘటన ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు.. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు.. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్.. పోలీసులే విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు.. చిన్న కర్రలతో కొట్టారని.. కేసును తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.

## శరవేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

### 71శాతం పనులు పూర్తి కావచ్చాయి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

విజయనగరం,ఏప్రిల్8(సాక్ష్యం): భోగాపురం ఎయిర్ పోర్ట్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97శాతం, ట్యాక్సీ వే 92శాతం,–టెర్మినల్ బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకు వచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు. త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రిమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటు–లోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.






## అభివృద్ధిలో పరుగెడుతున్న కూటమి ప్రభుత్వం

### అభినందన సభలో సోము వీర్రాజు వ్యాఖ్య

రాజమండ్రి,ఏప్రిల్8(సాక్ష్యం): రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత డబుల్ ఇంజిన్ సర్కార్ పరిగెడుతోందని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పష్టం చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో పొత్తుల విషయంలో రాజకీయ వ్యూహం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన సోము వీర్రాజుకు మంగళవారం రాజమండ్రిలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కేవలం రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతారన్నారు. ఎవరిని ఎక్కడ నొక్కాలో బీజేపీని ఎలా పైకి తీసుకురావాలో.. అమిత్ షా నిరంతరం ఆలోచిస్తూ



ఉంటారన్నారు. అయితే అమిత్ షా ఆలోచనలు దేశం కోసం, రాజకీయం కోసమేనని ఆయన స్పష్టం చేశారు. అవినీతి రాజకీయ నేతలను మనం ఈ దేశంలో బతకనివ్వమన్నారు. ఇదే బీజేపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మనం వైసీపీ అని అందరూ అనుకున్నారని.. కానీ గత వైసీపీ ప్రభుత్వానికి నెల నెల అప్పులు ఇప్పించామన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మనం ఏమీ ఇవ్వలేదన్నారు. పదవులు వచ్చినప్పుడు.. రానప్పుడు బాధలున్నా.. దేశం కోసం మనం పని చేయాలని కార్యకర్తలకు సోమ వీర్రాజు పిలుపు నిచ్చారు. ఇక దక్షిణ భారతదేశంలో మనం ఎక్కడా బలహీనంగా లేమని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణ, తమిళనాడులో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు జోస్యం చెప్పారు. ఈ అభినందన కార్యక్రమానికి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు– అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టీ–డీపీ మిత్ర ధర్మం పాటించింది. అందులోభాగంగా రెండు స్థానాల్లో ఒకటి బీజేపీకి, మరొకటి జనసేనకు కేటాయించింది. జనసేన నుంచి ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు ఎన్నిక కాగా.. మరో స్థానం నుంచి బీజేపీ తరఫున సోము వీర్రాజు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో రాజమండ్రిలో సోము వీర్రాజుకు బీజేపీ శ్రేణులు అభినందన సభ ఏర్పాటు– చేశారు. మరోవైపు.. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీ–డీపీ దాని మిత్రపక్షమైన బీజేపీతో కలిసి విజయం సాధించింది. అనంతరం ఎమ్మెల్సీ గా తొలిసారి సోము వీర్రాజు గెలుపొంది. శాసనమండలిలో అడుగు పెట్టిన విషయం విధితమే. అయితే ఇటీ–వల ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలుత ఉత్తరాంధ్రకు చెందిన పీవీఎన్ మాధవ్ పేరు తెరపైకి వచ్చింది. కానీ చివరి నిమిషంలో సోము వీర్రాజును ఆ పదవి వరించింది. అదీకాక.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి గెలుపొందారు. ఈ నేపథ్యంలో అదే నగరానికి చెందిన సోము వీర్రాజుకు ఈ పదవి చేపట్టారనే ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోంది.

## అనాథలకు ఆసరా "మనం స్వచ్ఛంద సంస్థ "

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ ప్రాంతంలోని అనాథ శరణాలయంలో ఉంటూ చదువుకునే అమ్మాయి అంజలి ఉన్నత చదువులకు ఎంసెట్ శిక్షణ తీసుకోవాలని పరితపిస్తున్న తరుణంలో "మనం స్వచ్ఛంద సంస్థ " సభ్యులు ముందుకు వచ్చి అంజలికి ఎంసెట్ కోచింగ్ ఇప్పించనున్నట్లు మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి అనాథ శరణాలయంలోనే పెరుగుతూ తెలుగు మీడియం పాఠశాలలో తన విద్యాభ్యాసం కొనసాగిస్తున్న అంజలి ఉన్నత చదువులు చదవాలని ఆశతో ఎదురుచూస్తూ ఎంసెట్ లో మంచి ర్యాంకు తెచ్చుకొని తాను ఒక డాక్టర్ కావాలనుకుంటున్నానని అంజలి తన ఆశాభావం వ్యక్తం చేసిందన్నారు. ఆమెలోని పట్టుదల చూసిన మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు చేరదీసి ఆమెకి ఎంసెట్ కోచింగ్ ఇప్పించడానికి ముందుకు వచ్చామన్నారు. అంజలిని నగరంలోని ఒక ప్రైవేటు కోచింగ్ సెంటర్ లో చేర్పించిడం జరిగిందన్నారు. అంజలికి విద్యతో పాటు హాస్టల్ సదుపాయానికి కూడా తాము ఫీజు చెల్లించినట్లు ఈ సందర్భంగా తెలియజేసినారు. ఆ అమ్మాయి ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే ఒక మంచి డాక్టర్ గా ఎదగాలని కోరుకుంటున్నామని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నట్లు అందుకోసం మనం స్వచ్ఛంద సంస్థ అండగా నిలుస్తుందని తెలియజేశారు. అంజలికి సహాయం చేసినందుకు ఆమె మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు శైలేష్, దీపిక, నాగరాజు , మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ , మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## వెంకట్ తండా రాజ్ గడ్ గోర్ ధాం నుండి వచ్చే మ్యారామ యాడీ పల్లకి యాత్ర ను విజయ వంతం చేయండి

### జాదవ్ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 సాక్ష్యం న్యూస్

సప్త భవాని మాతలు 6 గురు జాతి గురువులు కొలువు అయి నిత్య పూజలు అందుకుంటూ(భోగ్, ధప్కార్) అనేపురం రెవెన్యూ గ్రామం లో వెంకట్ తండా లో ఆదివాసి గిరిజన లంబాడీల గోర్ ధాం అయిన రాజ్ గడ్ నుండి పల్లకి యాత్ర మొదలు అయి అనేపురం స్టేజ్ మీదుగా మరిపెడ బంగ్లా పట్టణం కాకతీయ తోరణం మీదుగా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయం నుండి భావసింగ్ బావ మాకుల క్షేత్రం లో నూతనంగా నిర్మించిన మ్యారామ యాది దేవాలయం వరకు కొనసాగుతుంది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.



భావసింగ్ బావ మాకుల క్షేత్రం లో నూతనంగా నిర్మించిన దేవాలయం లో కొలువు అవబోతున్న జగజ్జనని మ్యారామ యాడీ లేదా దండి మ్యారామ యాడీ లేదా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఇస్టాము అయిన దేవత పోహ్రాదేవి జగదంబ మాత పేరు మీద తెలంగాణ రాష్ట్ర లో 40 లక్షల మంది కొలిచే అమ్మ వారు, భారత దేశం మొత్తం మీద 18 కోట్ల మంది కొలిచే అమ్మ వారు ప్రపంచం లో 60 దేశాలలో పూజలు అందుకునే అమ్మ వారు కొలువు అవుతున్న సందర్భంగా రాజ్ ఘడ్ నుండి పల్లకి మీద సద్గురువు భావసంగ్ మహారాజ్, జగజ్జనని మ్యారామ యాడీ, మరియు సద్గురువు సేవాలాల్ మహారాజ్ ,సద్గురువు హాతిరామ్ మహారాజ్ లా చిత్ర పటాలతో పల్లకి యాత్ర జరుగుతుంది అని తెలియ చేసారు. ఈ యాత్ర కు మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ, వరంగల్ నుండి భక్తులు పాల్గొని పల్లకి యాత్రను విజయవంతం చేయబోతున్నారు అని తెలిపారు. ఈ యాత్ర కనీసం యాత్ర యాభై బండ్లతో పల్లకి వాహనం తో బయలు దేరుతుంది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.

## స్కూల్ వర్కర్ల కు పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలి

### బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

నర్సంపేట ఏప్రిల్ 8 ( సాక్ష్యం న్యూస్ ) :

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ వర్కర్లకు 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ పేరుతో



విద్యా సంవత్సర ప్రారంభంలో కమిటీ తీర్మానం ప్రకారం స్కూల్ స్వీపర్లను నియమించుకుందన్నారు. అప్పటినుండి ఈరోజు వరకు 9 నెలలు గడిచి వేసవి సెలవులు వచ్చే సరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా జీరో నుండి 30 మంది విద్యార్థుల సంఖ్య ఉంటే 3 వేలు , 30 నుండి 60 మంది ఉంటే 6 వేలు ,60 కి పైగా ఉంటే 12 వేల వేతనాలు వేతనాలు ఇస్తామని చెప్పి నియామకం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు ఎంతమంది విద్యార్థులు ఉన్న 3000 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుండి జీతాలు లేకుండా పనిచేస్తే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని అన్నారు. జి ల్లా కలెక్టర్ , విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జీవో ప్రకారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ వర్కర్లు గొర్రె విజయ , రమాదేవి లక్ష్మి , ఖతాజీ మౌనిక , విజయ , సుజాత , పూజిత, బేతం రేణుక, బేబీ , ఎల్లమ్మ , కనకమ్మ , జయలక్ష్మి , శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందిస్తాం

**తడిసిన ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం**

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**సుడిగాలి భీభత్సం వలన కూలిపోయిన ఇండ్ల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది.**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 08(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల రంగాపూర్, గోవిందరావుపేట, రాఘవపట్నం, కోటగడ్డ మరియు పసర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిన్న అకస్మాత్తుగా వచ్చిన సుడిగాలుల బీభత్సానికి, అకాలంగ కురిసిన వడగండ్ల వర్షం వలన నష్టపోయిన వరి, మామిడి పంటలను మరియు గాలి బీభత్సానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పుల పరిశీలన కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి అకస్మాత్తుగా వచ్చిన సుడిగాలి వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా అయిందని, అలాగే మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపోయి రైతులు చాలా నష్టపోయారని, అకాల వడగండ్ల వర్షం వలన కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయిందని, నష్టపోయిన ప్రతి రైతుకు, అలాగే ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తాం అని, ఇప్పటికే అధికారులకు మంత్రి సీతక్క గారు జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ నిన్న అకస్మాత్తుగా పెద్ద ఎత్తున వచ్చిన సుడిగాలి వలన, అకాల వడగండ్ల వర్షం వలన మామిడి మరియు వరి పంటల నష్టం వాటిల్లిందని, నష్టం జరిగిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్ తో పాటు, స్థానిక అధికారులతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, కూలిపోయిన ఇండ్ల కుటుంబాలను కలిసి అందరికీ అండగా నిలబడ్డారు. నిన్న కురిసిన వర్షం వలన సుడిగాలి భీభత్సం వలన జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి త్వరగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే నిన్న ఉవ్వెత్తున వీచిన గాలుల వలన ఇంటి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా పోయిన వారికి ఇండ్లు ఇప్పిస్తాం అని, ఇండ్ల మరమ్మత్తుల కొరకు నష్టపరిహారం అందిస్తాం అని అన్నారు.

స్థానిక అధికారులు మండలంలోని ప్రతి గ్రామంలో సర్వే చేసి ఇల్లు కూలిపోయిన వారందరి జాబితా సిద్ధం చేసి వెంటనే వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అలాగే ఇప్పటికే 170 ఎకరాల మామిడి తోట, 6000 ఎకరాల వరి పంట నష్టం వాటిల్లిందని అంచనా అని, వెంటనే వ్యవసాయ అధికారులు ఎంత మేరకు పంట నష్టం వచ్చిందో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. అలాగే వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇండ్లు కూలిపోయిన వారికి కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, బ్యాంకు బుక్ జిరాక్స్ కాపీలు వ్యవసాయ అధికారులకు ఇస్తే మీకు తక్షణ పంట సహాయం అందిస్తామని అన్నారు. అలాగే ఇండ్లు కూలిపోయిన వారు కూడా కూలిపోయిన ఇండ్ల ఫోటో, ఆధార్ కార్డు, ఫోటోలు స్థానిక అధికారులకు అందజేయాలని, ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తాం అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు అందరూ పాల్గొన్నారు.





# కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

సికింద్రాబాద్, కంటోన్మెంట్ ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్)

మంగళవారం కంటోన్మెంట్ కార్యాలయంలో జరిగిన బోర్డు మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ బోర్డు పరిధిలోని పలు అంశాలపై బోర్డు అధికారులతో చర్చించడం జరిగింది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని మొత్తం 8 వార్డులలో ప్రజలకు రోడ్లు, నీటి వసతి, సివరేజ్, ఎలక్ట్రిసిటి లాంటి మౌలిక వసతుల కల్పన బాధ్యత బోర్డుదేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా కంటోన్మెంట్ లో నిర్మాణాలకు సంబంధించి బిల్డింగ్ బై లాస్, వేసవి కాలం నేపధ్యంలో నీటి సరఫరా, బోర్డ్ పరిధిలోని వాటర్ బోర్ లకు కరెంట్ కనెక్షన్, సర్వీస్ ఛార్జెస్ , కంటోన్మెంట్ పరిధిలో చేపడుతున్న పలు అక్రమకట్టడాల విషయంలో చర్యలు తీసుకోవల్సిన అంశం పై చర్చించారు. బోర్డు రెసల్యూషన్స్ లో ఏకపక్షంగా కాకుండా ప్రజల తరపున గొంతు వినిపించడానికి ప్రజా ప్రతినిధులైన ఎంపి, ఎమ్మెల్యేలకు ఓటు హక్కు కల్పించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బోర్డులో ఉన్న సమస్యలు తీరాలంటే బోర్డు ను జిహెచ్ ఎంసి లో విలీనం చేయడం లేదా. తక్షణమే ఎన్నికలు జరిపించాలని అప్పుడే ప్రజలు తమ సమస్యలు చెప్పకోవడానికి అవకాశం ఉంటుందని నామినేటెడ్ మెంబర్ తో పాలన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అన్నారు. సర్వీస్ ఛార్జెస్ ఎంత బకాయి ఉందో ఖచ్చితంగా తేల్చి, బోర్డు రెసల్యూషన్ పాస్ చేయాలని డిమాండ్ చేశారు. వాటర్ బోర్ లకు కంటోన్మెంట్ బోర్డు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో సాయిబాబా నగర్ లో టాయిలెట్ల నిర్మాణం కోసం మాట్లాడిన నేపథ్యంలో టెండర్ ఖరారయిందని ఆ ప్రాంత ప్రజల సమస్య త్వరలోనే తీరుతుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. బోర్డు పరిధిలోని 14 ఎకరాల ట్రెంచింగ్ ల్యాండ్ లో డాగ్ కేర్ కు, గోశాల కు రెండు ఎకరాలు కేటాయించినా మిగతా 12 ఎకరాలు కబ్జాకు గురికాకుండా చూడాలని కమర్షియల్ కార్యక్రమాలకు ఉపయోగించడం ద్వారా ఆదాయం వచ్చే మార్గాలు చూడాలని సూచించడం జరిగింది. అప్పుడే బోర్డు ఆదాయం పెరిగి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే సూచించారు.



## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం

### మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితదేవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి ఊరి పక్క తండా పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు గంగాధర కృష్ణ మోహన్ రావు అభినందన ఆత్మీయ వీడ్కోలు సభ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనపర్ల రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి



అనితాదేవి మాట్లాడుతూ మోహన్ రావు మంచి సమయపాలన పాటించి నిబద్ధతతో పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పదవులను పొందిన మోహన్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దోమల లింగన్న జడ్పీహెచ్ఎస్ గుండెపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు గుగులోత్ నామ, నివేదిత, మాధవి, మురళి, సిఆర్పి హుస్సేన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో 506 మందు బాబులు పట్టివేత

### రెండో వారాలుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనకిలు చేస్తున్న పోలీసులు

సైబరాబాద్,సాక్ష్యం:

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీ ఎత్తున మందుబాబులు పట్టుబడుతున్నారు. ప్రతి శనివారం అర్ధరాత్రి చేపడుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారు పట్టుబడుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఎంత చెబుతున్నా వాహనదారులు మాత్రం మారడంలేదనీ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత నెల 29వ తేదీన నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 222మంది పట్టుబడ్డారు. ఇందులో 31 నుంచి 40 ఏళ్ల వారు 83మంది ఉన్నారనీ మేడ్చల్, మాదాపూర్ జోన్ లో అత్యధికంగా 117, 106మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. నగర శివారు మేడ్చల్ జోన్ పోలీసులు తనిఖీలు తక్కువగా ఉంటాయని భావిస్తున్న మందుబాబులు మద్యం తాగి వాహనాలు నడపడంతో పోలీసులకు చిక్కారు. మాదాపూర్ ఐటి కారిడార్ కావడంతో పోలీసులు వీకెండ్ లో తనిఖీలు చేపట్టడంతో చాలామంది మందుబాబులు పట్టుబడ్డారు. ఈ నెల 5వ తేదీన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 284మంది మందుబాబులు పట్టుబడ్డారు. ఇందులో 31 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు 110మంది ఉన్నారు. ఈ వయస్సు వారే ఎక్కువగా ప్రతి వారం మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్నారు. 301 నుంచి 500 రీడింగ్ వచ్చిన వారు 12మంది ఉన్నారు. ఇందులో టూవీలర్లు 248, త్రీవీలర్లు 9, ఫోర్ వీలర్లు 27మంది ఉన్నారు.

248, త్రీవీలర్లు 9, ఫోర్ వీలర్లు 27మంది ఉన్నారు.

సైబరాబాద్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ మీద ప్రత్యేక దృష్టి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు వార%శీ% రోజుల్లో కాకుండా ప్రతి రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. ఐటి కారిడార్ కావడం,శివారు వరకు కమిషనరేట్ పరిధి ఉండడంతో చాలామంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారు. ఇలా మద్యం తాగి వాహనాలు నడవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో పోలీసులు మందుబాబులపై ఉక్కుపాదం మోపుతున్నారు. మద్యంతాగి వాహనాలు నడిపే వారిని పట్టుకుని కోర్టులో ప్రవేశపెడుతున్నారు.




## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా సంగెం రమేష్

నర్సంపేట ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్ ) :

చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేష్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు , నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు.



ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా కార్యదర్శి గా నియమించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్ కందికొండ సదయ్య లు పాల్గొన్నారు.

# లింగగిరిలో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

నర్సంపేట ఏప్రిల్ 8 ( సాక్ష్యం న్యూస్ ) :

చెన్నారావుపేట మండలం లింగగిరి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో తహశీల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ లింగగిరి లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు.



చెన్నారావుపేట మండలం పరిధిలో ఉన్నటువంటి చెన్నారావుపేట నెంబర్ వన్ కాలనీ , ఖాదర్ పేట , జోజిపేట , లో ఉన్న 356 సర్వేనెంబర్ గల భూములకి పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలన్నారు. గత 50 సంవత్సరాల నుండి రైతులు భూమిపై కాస్తు చేసుకుంటున్నప్పటికిని ఇప్పటివరకు రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. భూములకు పట్టాలేక ,రైతుబంధు ,రైతు భరోసా రుణమాఫీ, క్రాఫ్ లోన్లు , రావడం లేదని అని మండిపడ్డాడు. 1971లో ఇందిరాగాంధీ హయాంలో రైతులకు బావులు తవ్వించి, ఎడ్ల బండ్లు ఇచ్చారని 1991, 2001, 2005 ఈ యొక్క భూములు అ సైడ్ చేయబడ్డాయని అన్నారు . తరవాత లావణి పట్టాగా ఉన్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసం పెళ్లి బాబు , కోరబోయిన కుమారస్వామి , ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి , పరికి మధుకర్ , చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ , ఏరియా కమిటీ సభ్యులు బిల్లా భూపాల్ రెడ్డి , జనార్దన్ రెడ్డి , అబ్బ దాసి అశోక్ , చేనురు యాకయ్య , రాజు , మొగ్రి శ్రీను , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్.08 సాక్ష్యం న్యూస్: 2024-25వ సంత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న



ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఓసి, ఇబిసి, విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు 31.05.2025 తేదీ లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## మరిపెడలోజన వికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడ గ్రామానికి చెందిన పెండెం యాకయ్య తాత పెండెం లక్ష్మయ్య జ్ఞాపకార్థం మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర




మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవ కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ప్రజల దాహం తీచ్చేందుకు చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన పెండెం యాకయ్యను అభినందించారు. అనంతరం పెండెం యాకయ్య మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహం తీర్చే అవకాశం తమకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్ జుజ్జూరి వాణి, దోనికేన ఉపేంద్ర, గ్రామపెద్దలు లక్ష్మయ్య, గ్రూప్ లీడర్లు ఉప్పల భారతమ్మ, జినక పద్మ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలి

### గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 సాక్ష్యం న్యూస్:
గత ఆరు నెలల నుండి గ్రామపంచాయతీ ఉద్యోగులు అండ్ హెల్పర్లకు జీతాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వాటిని వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జానీమియా, అలవాల యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీ ఓ సోమ్లా నాయక్ కు బుధవారం సమ్మె నోటీసులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బడ్జెట్ కేటాయింపులు



చేసి గ్రీన్ కార్డు ద్వారా ఉద్యోగులకు వేతనాలు అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 51 ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ల విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు పాత పద్ధతి విధానాన్ని కొనసాగించాలన్నారు. కార్మికుడు చనిపోతే ఆయన స్థానంలో వాళ్ళ కుటుంబానికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. చనిపోయిన ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి ఎక్స్గ్రేషన్ కింద రూ:20 లక్షల రూపాయలను అందించాలని కోరారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ:5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలన్నారు. గత ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నోటీస్ అందించి సొమ్ము లోకి వెళుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, యాకుబ్, సిహెచ్ శ్రీనివాస్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

బొల్లారం ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్)
బొల్లారం డివిజన్ లోని మాంగాపురం కాలనీలో 35 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులను ప్రారంభించిన బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, ఈ రహదారిని ఇటీవల కాలువ పని కోసం తవ్వబడం జరిగింది, చాలా ఘోరంగా దెబ్బతింది, ఇది అన్ని ఉప రహదారులకు అనుసంధానించే ప్రధాన రహదారి కాబట్టి వెంటనే జోనల్ స్థాయిలో వ ం ం జూ ం ం చేయబడింది. ఈ కొత్త రహదారి మొత్తం 340 మీటర్లు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేశ్ రావు, సభ్యులు హనుమంత్ రావు, యశ్వంత్ రావు, పెంటా రెడ్డి, శేకర్ రావు, గోపాల్ రావు, వెంకటేశ్వర్ రావు, విజయ్ రావు, సిద్ది రామ్ రెడ్డి, సుదిర్ రెడ్డి, ప్రేమ్ రాజ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మా అశోక్ రెడ్డి, ప్రెసిడెంట్ వెంకటేష్, సంపత్ యాదవ్, లడ్డా రెడ్డి, దేవిందర్, కొండయ్య, గౌస్ భాయ్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ బీభత్సం..

### హోమ్ గార్డ్ మృతి, ఇద్దరు కానిస్టేబుల్లకు తీవ్ర గాయాలు

శేరిలింగంపల్లి, సాక్ష్యం:
సైబరాబాద్ కమిషనరేట్ మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది అర్ధరాత్రిహోఓ లారీ బీభత్సం సృష్టించింది. మియాపూర్ మెట్రో పిల్లర్ నంబర్ 600 వద్ద యూటర్న్ చేస్తుండగా అదుపుతప్పి అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల పైకి లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు ట్రాఫిక్ పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..
మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు



చెందిన కానిస్టేబుళ్లు సింహాచలం, రాజవర్ధన్, విజేందర్ సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ 600 వద్ద విధులు నిర్వహిస్తున్నారు. నో ఎంట్రీ వాహనాలను నియంత్రిస్తున్న అదే సమయంలో కూకట్పల్లి భరత్ నగర్లో బియ్యం బస్తాలను అన్లోడ్ చేసిన ఓ లారీ మియాపూర్ వైపు అతివేగంగా వచ్చి ట్రాఫిక్ బూత్ను ఢీకొట్టింది. దీంతోహా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో హోంగార్డు సింహాచలం తలకు తీవ్రమైన గాయలు కాగా, రాజవర్ధన్ కుడి చెయ్యి భుజంలో ఫ్రాక్చర్ అయింది. విజేందర్కు స్వల్ప గాయాలయ్యాయి. క్షత గాత్రులను వైద్యం నిమిత్తం మదీనాగూడలోని శ్రీకర ఆసుపత్రికిహోతరలించారు. చికిత్స పొందుతూ హోమ్ గార్డ్ సింహాచలం మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. మిగిలిన ఇద్దరూ కానిస్టేబుళ్లను మెరుగైన వైద్యం కోసం గచ్చిబౌలి(ఏఐజి) ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ సదాశివపేటకు చెందిన శ్రీనివాస్గా గుర్తించారు. ఈ ప్రమాదానికి నిర్లక్ష్యం,అతిహోవేగమే కారణమని తెలిపారు. మృతుడు సింహాచలం స్వస్థలం శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస అని తెలిపారు. పోలీసులుకేసు నమోదు చేసుకున్నారు .

# రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షునిగా వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి

శేరిలింగంపల్లి, సాక్ష్యం:
ఎల్బీనగర్ వనస్థలిపురం యం ఈ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్నటువంటి వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి ని ఆశీర్వదించడానికి వచ్చిన పెద్దలు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్,మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, ఏవీయన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీలు రామచంద్రరావు , ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ప్రేమేందర్ రెడ్డి,గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజక వర్గం తరఫునుండి నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ మా యొక్క సహాయ సహకారాలు మీకు పూర్తిస్థాయిలో ఉంటాయని రాష్ట్ర పార్టీ సూచించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రథమ స్థానంలో నిలుస్తూ మా నియోజకవర్గంలో డివిజన్లో వారీగా బూత్ స్థాయి, డివిజన్ స్థాయి, మహిళా మోర్చా ,యువ మోర్చా ,ఎస్సీ ఎస్టీ మోర్చా, ఓబీసీ మోర్చా, అన్ని కమిటీలను సీనియర్ నాయకుల సమక్షంలో కమిటీలు వేసుకొని పార్టీ బలోపేతానికి రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు సంసిద్ధంగా ఉంటామని తెలిపారు.
బాధితులు స్వీకరించి అనంతరం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర పార్టీ అప్పజెప్పిన బాధ్యతను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వర్తిస్తానని రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రజా సమస్యల పట్ల,నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు ,సమావేశాలు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తానని పెద్ద నాయకులు సూచించిన విధివిధానాలను పాటిస్తూ అందరిని ఏకం చేస్తూ ముందుకు సాగుతానని గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించనని సభా ముఖంగా తెలుపుతూ నన్ను ఆశీర్వదించడానికి విచ్చేసిన ముఖ్య



అతిధులకు మరియు కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా యువ మోర్చా ఓవిసి మోర్చా మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

వరంగల్ ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన నర్సంపేట బిఎస్పి కాంటెస్టేడ్



ఎమ్మెల్యే అభ్యర్థి డా. గుండాల మదన్ కుమార్ తండ్రి ఎంసిపిఐ సీనియర్ నాయకులు గుండాల నర్సయ్య (96)అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో కీశే. నర్సయ్య కుమారులు శ్రీ శైలం, కుమారస్వామి, చంద్రిమౌళి, మదన్ కుమార్ లను మంగళవారం పరామర్శించడం జరిగింది.రామతీర్థం గ్రామానికి చెందిన కదురు రామచంద్రం గౌడ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయన కుటుంబ సభ్యులు రాజు గౌడ్, స్వామి గౌడ్ లను పరామర్శించడం జరిగింది. అలాగే శనిగరం గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన బత్తిని మల్లేశం గౌడ్అనారోగ్యంస్వర్గస్తులయ్యారు.ఆయన కుటుంబ సభ్యులు శంకర్ లింగం గౌడ్,శ్రీనివాస్ గౌడ్ లను పరామర్శించడం జరిగింది.నర్సంపేట పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ లీడర్ కొయ్యేడి లక్ష్మయ్య గౌడ్ సతీమణి విజయలక్ష్మి అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఆమె పార్థీహ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆమె కుటుంబ సభ్యులు మోకు దెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, కొయ్యేడి రాజేష్ గౌడ్ లను పరామర్శించడం జరిగింది. అలాగే నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన నాతి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె కుమారుడు నాతి ప్రసాద్, కొండేం వీరేంద్ర స్వామి గౌడ్ లను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేష్ గౌడ్, గౌరవ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నల్లబెల్లి మండలం అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్, మచ్చిక రవీందర్ గౌడ్, కోటగిరి నారాయణ గౌడ్,చుక్క అనిల్ గౌడ్, బూర్గు సురేష్ గౌడ్, పులి తిరుపతి గౌడ్, పాండవుల శంకర్ లింగం గౌడ్, పండుగ సాంబయ్య గౌడ్, వైనాల మధు , గుండాల సుమన్, తాబేటి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా మంగళవారం రోజున జనగామ మండలం గోపరాజుపల్లి పెద్ద పహాడ్ మరియు ఓబుల్ కేశవపూర్ గ్రామాలలో





సన్నాహ సమావేశం మరియు పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా డిసీసీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డిఅధ్యక్షతన , జనగామ మండల కో ఆర్డినేటర్ డి సి సి వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, టిపిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , టిపిసిసిమెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ ,డాక్టర్ సేల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమౌళి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాని ఉద్దేశించి పలు అంశాలపై మాట్లాడిన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ సర్వల నర్సింగరావు ,జనగాం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజ్ గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి , మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి , జనగాం జిల్లా కోఆర్డినేటర్ నీలం పద్మ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, ఎస్ సి సేల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ మిద్దపాక సిద్దులు, ,మాజీ ఎంపిటిసి దూడల సిద్దయ్య, డైరెక్టర్ వంగల మల్లారెడ్డి , ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, దాసరి శేఖర్ , సుధగాని కృష్ణ , సాదం మధుసూదన్ ,దయాకర్ రెడ్డి , సత్య నిరంజన్ రెడ్డి , జిల్లా నాయకులు గుండా శ్రీధర్ రెడ్డి బడిక కృష్ణస్వామి, వల్లల మల్లేష్, ఎస్సీ సెల్ నాయకులు బక్క శ్రీనివాస్ ,బైరగోని చంద్రం, మోర్తల ప్రభాకర్ దుర్గేష్ , చిర్రా హనుమంత్ రెడ్డి, బనుక ప్రభాకర్, పిడుగు రమేష్,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, నాయకులు తుపాకుల రాములు, చింతకింది మురారి , కల్నే ఉప్పలయ్య, గోపిరాజుపల్లి గ్రామ అధ్యక్షులు కడకంచి కొమురయ్య, పెద్ద పహాడ్ గ్రామ అధ్యక్షులు జడల మల్లేష్ , ఓబుల్ కేశపూర్ గ్రామ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ ,రాజు ,రాజేష్, శీను, పవన్, సాయి,రాకేష్, వివిధ గ్రామల ప్రజలు, మహిళలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 8 ( సాక్ష్యం న్యూస్ ) :
వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్ డబ్ల్యూ ఎస్ , మున్సిపల్ , ఎంపీడీఓలతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట , నెక్కొండ మార్కెట్ చైర్మన్ లు పాలాయి శ్రీనివాస్ ,హరీశ్ రెడ్డి , ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈలు దేవేందర్ రెడ్డి ,అజహర్ ,పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్ , నియోజకవర్గంలోని మండలాల ఎంపీడీవోలు ,ఏఈలు పాల్గొన్నారు.

# జల దాన కేంద్రం ప్రాణాధారం

### జలదాత..ఊడుగుల ఐలయ్య

### ఏకశిలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటి రాములు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 08 దంతాలపల్లి ప్రతినిధి
మండలంలోని పెద్ద ముప్పారం గ్రామం జన వికాస ఆధ్వర్యంలో ఉడుగుల ఐలయ్య చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ఏకశిలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటిరాములు హాజరై మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారుల కోసం జన వికాస ఆధ్వర్యంలో ఊడుగుల ఐలయ్య




పెద్ద మనసుతో ఆలోచించి వారి అబ్బాయి ఊడుగుల సంతోష్ జ్ఞాపకార్థంగా జల దానం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అన్ని దానాల కెల్లా మంచినీళ్ల దానం గొప్పదనీ ఎండా కాలంలో మంచినీళ్ల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ జల దానం ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలియజేశారు. రోడ్డు ప్రక్కల వాళ్ళు ఎవరిని నీళ్ల అడగాలన్న ఇబ్బంది పడకుండా ఇలాంటి జలదానాల కార్యక్రమాలు పెట్టడం కృతజ్ఞతలు తెలుపుకుంటూ ప్రజలందరూ చాలా సంతోషపడ్డారు. ప్రజల అవసరాల మేరకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. జన వికాస చేసే కార్యక్రమాలు అభినందించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ మార్గం శోభారాణి చిలకమర్రి యాకలక్ష్మి,విలేజి లీడర్లు ఊడుగుల గంగమ్మ,తుమ్మ నాగలక్ష్మి,బండి సునీత,సెగ్గం బిక్షమమ్మ,సభ్యులు లీడర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్08 సాక్ష్యం న్యూస్

కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూనవత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను మరిపెడ మండలంలో కిసాన్ పరివార్ మండల కో–ఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.మరిపెడ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని గ్రామగ్రామాన భూపాల్ నాయక్



అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.భూపాల్ నాయక్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్లు కారంపురి వెంకటేశ్వర్లు,ఏడేళ్ళి వెంకన్న ల ఆధ్వర్యంలో శ్రీరామాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు,పేదలకు పండ్లు,మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండ కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ అని కొనియాడారు.ఆయన నేతృత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించామని గుర్తుచేశారు.రైతుల శ్రేయస్సే లక్ష్యంగా భూపాల్ నాయక్ కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ వేడుకలలో ప్రవీణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

### మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు

కడప,ఏప్రిల్8(సాక్ష్యం): పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ–డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ–డీపీ ఇన్ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది. ఇసుక –టె–ండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయట పడ్డాయి. ఇసుక –టె–ండర్ల తమ వారికే దక్కాలని, మరెవ్వరికీ ఇసుక టెండర్లు రావొద్దని రవి వర్గీయులు కలక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని రవి వర్గం రాద్ధాంతం చేసింది. దీంతో రాంగోపాల్ రెడ్డి, రవి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాగైతే పార్టీని సంస్థాగతంగా నిర్మించడం సాధ్యం కాదని టీ–డీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ బలోపేతం ఎలా అవుతుందని పలువురు కార్యకర్తలు అంటు–న్నారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని, పులివెందులలో టీ–డీపీలో నెలకొన్న వర్గ, ఆధిపత్య పోరును చక్కదిద్దాలని అనుకుంటున్నారు.

## రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

### కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ
### మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం

అరకు,ఏప్రిల్8(సాక్ష్యం): కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. దుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ



కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ–ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.. కానీ వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు.. వాలంటీ–ర్లకు సంబంధించి ఏ పేపర్ వర్క్ ప్రభుత్వం దగ్గర లేదు.. అసలు వాలంటీ–ర్ వ్యవస్థ ఉన్నట్లు– అధికారికంగా దాఖలాలే లేవు.. ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను మభ్యపెట్టారని డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కిషన్ నాయక్ భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి స్రత్యవతి రాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లా, కురవి మండలంలోని కాకులబోడు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకోగా నేడు మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో కిషన్ నాయక్ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్వంతమైన సత్యవతి రాథోడ్ జిల్లాలో ఒక సర్పంచ్ పనులు చేసి డబ్బులు లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చారంటే వ్యవస్థ ఎక్కడికి పోతా ఉంది అని నేను అడుగుతున్నా. మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాకులబోడు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ మరణించడం చాలా బాధాకరం, ఉత్సాహవంతుడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ఇంకా అభివృద్ధి చేయాలని తపన కలగిన నేత ఈరోజు మన మధ్య లేకపోవడం ఆ కుటుంబానికి మరియు మాకు తీరని లోటు, మొదటినుంచి నా తమ్ముడు లాగా కొడుకు ల నాతోపాటు ఉంటూ రాజకీయాల్లో ప్రయాణించే వ్యక్తి, మొన్ననే నా దగ్గరకు వచ్చి అక్క మన గ్రామానికి సంబంధించిన సీఎం ఆర్ యఫ్ చెక్కు వచ్చింది మీరు ఇప్పించారు అని,కాకుల బొడు గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా నేను ముందుండి వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటున్నాను అని నాతో చెప్పడం మేమిద్దరం కాసేపు మాట్లాడుకోవడం జరిగింది, సర్పంచిగా 7:50 ఏడు లక్షల యాభై వేల అప్పుచేసి గ్రామ అభివృద్ధి పనులు చేసిన కిషన్ నాయక్, అంతేకాకుండా నేను ఐటిడిఏ రోడ్ మంజూరు చేస్తే ఆ వర్క్ చేసుకొని దానికి సంబంధించిన బిల్లు పెండింగ్లో ఉండడం వలన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు తన కున్న వరి పొలం నీ అమ్మి అప్పులు తీరుస్తానని తన సహచరులతో చెప్పరని తెలిసి భాద అనిపించింది, మరి ఇటీవల పదవి కాలం ముగిసిన సర్పంచ్ లు ఇలా ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడం మమ్మల్ని కలిసివేసింది, నేను ఇచ్చిన సిడిఎఫ్ నిధుల బిల్లులు ఇంకా విడుదల కాకపోవడంతో నేను మొన్ననే నా దగ్గరకు వచ్చిన అందరికీ చెప్పిన కలెక్టర్ గారితో మాట్లాడాను సంబంధిత ఫైనాన్స్ మినిస్టర్ తో కూడా మాట్లాడతానని చెప్పాను నిధులు విడుదల అయ్యే విధంగా చూస్తానని వారికి చెప్పడం జరిగింది,



ఎవరైతే మొదటిసారి సర్పంచ్ గా గెలిచి గ్రామాలు అభివృద్ధి చేశారో ఇంకా గ్రామాలను అభివృద్ధి చేయాలని తపన పడుతున్నారో, అలాంటివారి కి కాలయాపన చేయకుండా నిధులు మంజూరు చేసి వారికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా చూడాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను,మరి ముక్యంగా ఎవరు కూడా ఇలాంటి ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోవద్దని నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను అని కిషన్ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్న, కిషన్ నాయక్ కుటుంబాన్ని పార్టీ పరంగా నేను(సత్యవతి రాథోడ్) రెడ్యానాయక్ ఆదుకుంటామని హామీ ఇస్తూ, వారి కుటుంబానికి నా యొక్క ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్న అన్నారు ,

## అశేష ఆదరణ పొందుతున్న కిసాన్ పరివార్ అధినేత జన్మదిన వేడుకలు

### కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధిపతి ననావత్ భూపాల్ నాయక్
### పల్లె నుండి ఢిల్లీ వరకు గుర్తింపు పొందిన యువదళపతి

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 08
దంతాలపల్లి ప్రతినిధి

ప్రజా సేవకుడు ప్రజలపక్షాన నిలబడి పోరాడుతున్న కిసాన్ పరివార్ సేవాసంస్థ







వ్యవస్థాపకులు నానావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను దంతాలపల్లి మండల స్థాయి కో–ఆర్డినేటర్లు మండలంలోని అనేక గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు హాస్పిటల్ వైద్యురాలి చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేయడం జరిగింది ఆక్షణంలో అక్కడి రోగులతోపాటు వైద్యసిబ్బంది కూడా వారి ఆశీస్సులు తెలియపరిచారు.అనంతరం పెద్ద ముప్పారం గ్రామ అమ్మ ఒడి అనాధ శరణాలయంలో యువదళపతి జన్మదిన వేడుకలను గణంగా నిర్వహించి అమ్మ ఒడి ఇన్చార్జ్ చేతులమీదుగా కేక్ కట్ చేయించి వయోవృద్ధులకు స్వీట్లు పండ్లు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కిసాన్ పరివార్ యువదళపతి జన్మదిన వేడుకలు ఆశ్రమంలో నిర్వహించడం చాలా సంతోషకరమని వారికి మా ఆశ్రమం తరపున ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అలాగే భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను ఆగపేట గ్రామ ఉపాధి హామీ కూలీల నడుమ గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పక్షాన నిలబడి మద్దతు తెలిపారని గుర్తు చేసుకున్నారు, ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసి ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని అన్నారు.బిరిశెట్టి గూడెం, వాల్య తండా లో భూపాల్ నాయక్ అభిమానులు,యువకులు భూపాల్ నాయక్ రైతుల పక్షాన నిలిచిన ప్రజానాయకుడు,రైతుసంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే ప్రజా సేవకుడని వారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.రేఖ్య తండాలో శ్రీరామ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా కిసాన్ పరివార్ అధినేతకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం దంతాలపల్లి మండల కేంద్రములోని అంబేద్కర్ కూడలి వద్ద భారీగా బాణసంచాలు కాల్చి కిసాన్ పరివార్ వ్యవస్థాపకుని జన్మదిన వేడుకల సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మూడవత్ రవి నాయక్,ప్రవీణ్ కుమార్,యాకుబ్ నాయక్,పోలేపక మధు,ధర్మారపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అరకు కాఫీ తోటల్లో చెక్క వంతెన నిర్మాణం

### లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటి సిఎం

అరకు,ఏప్రిల్8(సాక్ష్యం):



ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ.19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావుతో కలసి కాఫీ తోటల్లో మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీ–డెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు– చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు– చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు– సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను పవన్ కళ్యాణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేందప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కర్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## బెట్టింగ్‌లకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠినంగా వ్యహరిస్తాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :

ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా





ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్బాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.

## రాప్తాడుకు జగన్ రాక.. భారీ బందోబస్తుతో టెన్షన్

అనంతపురం,ఏప్రిల్8(సాక్ష్యం): రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వైపు దూసుకుని వచ్చారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త లింగమయ్య ఇటీవల హత్యకు గురయ్యారు. అయితే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి వచ్చారు. ముందుగా ఆయన కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు వీరంగం సృష్టించారు. పోలీసులు అడ్డుకుంటున్నా ఆగకుండా ఒక్కసారిగా హెలికాప్టర్ వైపు దూసుకెళ్లారు. అడ్డుకోబోయిన సీఐపైనా దాడికి తెగబడ్డారు. అనంతరం హెలికాప్టర్‌పై పడి విండ్ షీల్డ్ పగలకొట్టారు. ఫ్యాన్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పడిపోవడంతో పైలట్ అలర్ట్ అయ్యారు. వైసీపీ కార్యకర్తల నుంచి కాపాడుకునేందుకు పైలట్ వెంటనే టేక్ ఆఫ్ చేశారు. అక్కడ్నుంచి నేరుగా బెంగళూరు వెళ్లిపోయారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జగన్ రోడ్డుమార్గాన బెంగళూరుకు బయలుదేరారు.

ఇకపోతే రాప్తాడు నియోజకవర్గంలో కాకరేపుతోంది.. లింగమయ్య హత్య ఈ ఘటన రాప్తాడు నియోజకవర్గంలో పొలిటికల్ హీట్‌ను పెంచింది.. ఈ హత్యపై రాజకీయ విమర్శలు లేకపోలేదు. నిందితులు రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత దగ్గరి బంధువులు అనే ఆరోపణలు చేస్తున్నారు వైసీపీ నేతలు.. అందుకే లింగమయ్య అంత్యక్రియలకు ఎవరినీ అనుమతించకుండా పోలీసులను పెట్టారని మండిపడ్డారు.. మరోవైపు.. బాధిత కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. నేరుగా వారి ఇంటికే వెళ్లి పరామర్శించారు.. జగన్ పర్యటనను టీ–డీపీ శ్రేణులు.. లేదా కూటమికి చెందిన పార్టీల శ్రేణులు అడ్డుకునే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో.. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీసులు.. మొత్తంగా వైఎస్ జగన్ పర్యటన.. రాప్తాడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తోంది..

# నకిలీ కుంకుమ పువ్వుని గుర్తించండి ఇలా..!



తీపి పదార్థాలతోపాటు కొన్ని రకాల గ్రేవీల తయారీలో కుంకుమపువ్వును ఉపయో గిస్తుంటారు. కుంకుమ పువ్వు... ఘాటైన వాసనతో కొద్దిపాటి చేదు రుచితో ఉంటుంది. ఈ కారణంగానే ఆహార పదార్థాలకు ప్రత్యేక రుచి చేకూరుతుంది. నకిలీ కుంకుమపువ్వు వల్ల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంటుంది. కొన్ని చిట్కాల ద్వారా నకిలీని గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఒక చిన్న గ్లాసు నీటిలో కుంకుమపువ్వు రేకులు మూడింటిని వేసి కలపాలి. నీళ్లు వెంటనే రంగు మారితే అవి నకిలీవని గుర్తించాలి. నిజమైన కుంకుమపువ్వు రేకులు రంగు విడవడానికి చాలా సమయం తీసుకుంటాయి. ఇవి పాలు, నీళ్లు సహా ఏ ద్రవంలోనూ కరగవు.కుంకుమ పువ్వు రేకులు ఎరుపు రంగులో ఉంటాయి. కానీ వాటిని ఆహార పదార్థాల్లో కలిపినప్పుడు లేత పసుపు రంగుని విడుస్తాయి. రేకులు వేసిన నీళ్లు లేదా పాలు ఎరుపు రంగులోకి మారినా రేకులు రంగు వెలిసి కనిపించినా అవి నకిలీవని తెలుసుకోవచ్చు.

రెండు రేకులను నోట్లో వేసుకుని నమిలితే నోరంతా చేదుగా అవుతుంది. అలా కాకుండా నాలుకమీద తీపిదనం తెలిస్తే అవి నకిలీవని గుర్తించాలి.రేకులకు నిప్పు పెడితే అవి మండని పక్షంలో శుద్ధమైన కుంకుమ పువ్వుగా గుర్తించాలి. నకిలీ రేకులు వెంటనే మండిపోతాయి.శుద్ధమైన కుంకుమ పువ్వు ...మట్టి, గడ్డి, తేనె వాసనల కలయికతో ఉంటుంది. నకిలీదానికి ఎటువంటి వాసన ఉండదు.ఒక కప్పు నీటిలో రెండు కుంకుమ పువ్వు రేకులు వేసి పది నిమిషాలు నానబెట్టాలి. తరవాత ఈ రేకులను నీళ్లలో నుంచి తీసి వేళ్లతో నలిపితే అవి చిన్న ముక్కలు కాని పక్షంలో శుద్ధమైనవని గుర్తించాలి. రేకులు తెగిపోతుంటే మాత్రం నకిలీవని తెలుసుకోవచ్చు.

# గులియన్ బార్‌తో గాభరా వద్దు



వ్యాధితో మరణాలు నమోదు కాగానే, భయంతో బెంబేలుపడిపోయే స్వభావం ఏర్పడిపోయింది. అలాంటి కోవకు చెందినదే తాజా 'గులియన్ బార్' సిండ్రోమ్. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ వ్యాధి గురించి వైద్యులు ఏమంటున్నారంటే...కొవిడ్ తర్వాత ప్రతి చిన్న సమస్యనూ భూతద్దంలో నుంచి చూసే ధోరణి పెరిగింది. వ్యాధితో మరణాలు నమోదు కాగానే, భయంతో బెంబేలుపడిపోయే స్వభావం ఏర్పడిపోయింది. అలాంటి కోవకు చెందినదే తాజా 'గులియన్ బార్' సిండ్రోమ్. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్న ఈ వ్యాధి గురించి వైద్యులు ఏమంటున్నారంటే...గులియన్ బార్ సిండ్రోమ్ కొత్తదేమీ కాదు. వందేళ్ల నుంచి మనుగడలో ఉన్న పాత వ్యాధే! సిండ్రోమ్ అంటే లక్షణాల సమాహారం అని అర్థం. కొన్ని నిర్దిష్టమైన లక్షణాలు బయల్పడతాయి కాబట్టే ఈ రుగ్మతను సిండ్రోమ్‌గా పేర్కొంటున్నారు. గులియన్ బార్ సిండ్రోమ్‌లో ప్రధానంగా నాడీవ్యవస్థ దెబ్బతిని, పక్షవాతాన్ని పోలిన లక్షణాలు కనిపిస్తాయి. అలాగని దీన్ని పక్షవాతంగా పొరపాటు పడకూడదు. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే...

**శరీర తత్వాన్ని బట్టి తీవ్రం**

కూర్చుని లేవడంలో ఇబ్బంది మొదలు వెంటిలేటర్ సపోర్ట్‌కు చేరుకునేవరకూ ఈ వ్యాధిలో ఆరు దశలుంటాయి. ఈ దశల మధ్య సమయ నిడివి కొందర్లో ఎంతో తక్కువగా ఉంటుంది. వ్యాధి తీవ్రరూపం దాల్చడానికి మూడు నుంచి నాలుగు వారాలు పడుతుంది. కానీ కొందర్లో కూర్చుని నిలబడడానికి ఇబ్బందిపడే తొలి దశ, వారం రోజుల్లోనే వెంటిలేటర్‌కు చేరుకునే చివరిదశకు పెరిగిపోతుంది. ప్రధానంగా నాడులను దెబ్బతీసే ఈ వ్యాధి సోకిన ఐదు శాతం మందిలో, అటానమిక్ డిస్టర్బెన్స్ సమస్య తలెత్తుతుంది. అంటే, సాధారణంగా స్పృహలో లేకపోయినా, మన శరీరం రక్తపోటును సక్రమంగా నియంత్రిస్తూనే ఉంటుంది. అయితే గులియన్ బార్ సిండ్రోమ్ వల్ల అటానమిక్ నాడీ వ్యవస్థ దెబ్బతిన్న అతి కొద్ది మందిలో రక్తపోటు నియంత్రణ కోల్పోయి, పరిస్థితి విషమించవచ్చు. అయితే ఇలాంటి స్థితిని అధికమించగలిగితే, ప్రాణాపాయం ఉండదు. 20 ఏళ్ల క్రితం ఇలాంటి నాలుగు, ఐదు, ఆరో దశలకు చేరుకున్న వాళ్లు కోలుకునే అవకాశాలు తక్కువగా ఉండేవి. కానీ నేడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకొచ్చాయి కాబట్టి ఆ రోగులు కూడా తిరిగి పూర్తిగా కోలుకోగలుగుతున్నారు.

**సమస్య శరీరంలోనే....**

ప్రధానంగా ఇది ఆటోఇమ్యూన్ డిజార్డర్. అంటే బయటి కారకాల వల్ల కాకుండా, మన శరీరంలోనే జనించే ఆరోగ్య సమస్య ఇది. వైరల్ జ్వరాలు తగ్గిన తర్వాత కీళ్ల వాతాలు వేధించడం సర్వసాధారణం. అలాగని కీళ్లవాతానికీ వైరస్‌కూ సంబంధం లేదు. వైరస్‌తో పోరాడే శరీర స్పందన ఫలితమే కీళ్ల వాతం. గులియన్ బార్ సింౖడోమ్ కూడా అలాంటిదే! ఈ రుగ్మతకూ బ్యాక్టీరియాకూ ఎలాంటి సంబంధం లేదు. వ్యాధికారక బ్యాక్టీరియాకూ, మన శరీరంలోని మంచి బ్యాక్టీరియాకూ కొన్ని పోలికలుంటాయి. శరీరంలోని కామన్ బ్యాక్టీరియాను ఉపయోగకరమైన మంచి బ్యాక్టీరియాగా మన వ్యాధినిరోధకవ్యవస్థ గుర్తుపడుతుంది. కానీ వ్యాధికారక బ్యాక్టీరియా, మన శరీరంలోని మంచి బ్యాక్టీరియాల యాంటీజన్లు ఒకే రకమైనవి కావడం వల్ల 'మాలిక్యులర్ మిమిక్రీ' పరిస్థితి తలెత్తుతుంది. దాంతో మన శరీరంలోని యాంటీబాడీలు, వ్యాధికారక బ్యాక్టీరియాతో పాటు మంచి బ్యాక్టీరియా మీద దాడిని కొనసాగిస్తాయి. ఫలితంగా నాడులు దెబ్బతిని గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తుతుంది.

**ఎవరికైనా, ఎప్పుడైనా...**

ఈ సిండ్రోమ్‌కు క్యాంపిలోబ్యాక్టర్ జెజుని అనే బ్యాక్టీరియా ప్రధాన కారణం. కలుషిత నీటిలో ఉండే ఈ బ్యాక్టీరియా సోకడంతో గులియన్ బార్ సిండ్రోమ్ రుగ్మతకు బీజాలు పడ్డాయి. ఈ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ సోకి, విరోచనాలు వేధించి, కోలుకున్న రెండు నుంచి మూడు వారాల తర్వాత పక్షవాత లక్షణాలు మొదలై, ఈ రుగ్మత వెలుగులోకొచ్చింది. నిజానికి విరోచనాలే కాకుండా జలుబు, దగ్గుతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్ నుంచి కోలుకున్న తర్వాత కూడా ఈ సిండ్రోమ్‌కు గురయ్యే అవకాశాలుంటాయి. ఇలా 30 నుంచి  మందిలో పూర్వ రుగ్మతలు తగ్గిన తర్వాత గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తవచ్చు. మిగతా 60 నుంచి 70 శాతం మందిలో ఎలాంటి లక్షణాలు, రుగ్మతలు లేకుండా నేరుగా పక్షవాతంతోనే ఈ సిండ్రోమ్ బయల్పడవచ్చు. తీవ్ర రుగ్మత నుంచి, సర్జరీల నుంచి కోలుకున్న వారిలో కూడా ఆటో ఇమ్యూన్ స్ట్రెస్ తలెత్తి, నాడీ వ్యవస్థ దెబ్బతిని ఈ సిండ్రోమ్ తలెత్తవచ్చు.

**సమర్థమైన చికిత్సలున్నాయి**

ఈ రుగ్మతను ఎంత త్వరగా నిర్ధారించి, చికిత్సను అందించగలిగితే అంత మెరుగ్గా, వేగంగా కోలుకోగలుగుతారు. వంద మంది గులియన్ బార్ సిండ్రోమ్ రోగుల్లో కేవలం ఒకరిద్దరికి మాత్రమే పెరిఫెరల్ నాడీ వ్యవస్థతో పాటు మెదడు, రక్తపోటు కూడా ప్రభావితమవుతుంది. ఫలితంగా పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. అయితే రక్తపోటు, మెదడు ప్రభావితం కానంతవరకూ వెంటిలేటర్ స్థితికి చేరుకున్న రోగులను కూడా తిరిగి పూర్తిగా కోలుకోగలిగేలా చేసే చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ రుగ్మతకు ప్రారంభంలోనే అడ్డుకట్ట వేయాలంటే లక్షణాలను గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యులను కలవాలి. చికిత్సతో రెండు నెలల్లోనే పూర్తిగా కోలుకోవచ్చు. చికిత్సలో భాగంగా యాంటీబాడీ ఇంజెక్షన్, ప్లాస్మా మార్పిడిని వైద్యులు అనుసరిస్తారు. ఈ చికిత్సతో శరీరంలోని యాంటీబాడీలను మార్పిడి చేసి, వ్యాధి తీవ్రతను తగ్గించడం వల్ల రోగి పూర్తిగా కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

గులియన్ బార్ వాస్తవాలు ఇవే!ఇది కొత్త వ్యాధి కాదు. వందేళ్ల నుంచి మనుగడలో ఉన్నదే!ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అంటువ్యాధి కానే కాదు.మన వ్యాధినిరోధక వ్యవస్థ మన మీదే దాడి చేసే ఆటోఇమ్యూన్ డిజార్డర్ ఇది.ఎంత త్వరగా లక్షణాలను గుర్తించి వైద్య చికిత్స అందిస్తే, అంతే త్వరగా కోలుకోవచ్చువ్యాధి ప్రాణాంతకంగా మారే అవకాశాలు తక్కువశరీర తత్వం, జన్యు మేకప్‌ల మీదే గులియన్ బార్ సిండ్రోమ్ తలెత్తే అవకాశాలు ఆధారపడి ఉంటాయి.ఈ రుగ్మత ఎవరికైనా, ఏ వయసువారికైనా రావచ్చు  వ్యాధి దశ మీదే లక్షణాలు ఆధారపడి ఉంటాయి

# క్యాన్సర్ కథ కంచికే!



అత్యాధునికమైన కొత్త చికిత్సలు అందుబాటులోకొస్తున్నా, వాటిని తలదన్నే రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూ ఉండడమే ఇందుకు కారణం. అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల తగిన అవగాహనతో అప్రమత్తంగా మెలగాలని సూచిస్తూ, క్యాన్సర్ గురించిన కొన్ని కీలకమైన అంశాల గురించి వైద్యులు ఇలా వివరిస్తున్నారు.క్యాన్సర్ వ్యాధి, చికిత్సలు, కోలుకునే అవకాశాల గురించి మనలో ఎన్నో అపోహలు, భయాలు. అత్యాధునికమైన కొత్త చికిత్సలు అందుబాటులోకొస్తున్నా, వాటిని తలదన్నే రూపాల్లో క్యాన్సర్ విజృంభిస్తూ ఉండడమే ఇందుకు కారణం. అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల తగిన అవగాహనతో అప్రమత్తంగా మెలగాలని సూచిస్తూ, క్యాన్సర్ గురించిన కొన్ని కీలకమైన అంశాల గురించి వైద్యులు ఇలా వివరిస్తున్నారు.ఎక్కడో, ఎవరో క్యాన్సర్ బారిన పడ్డారని వినే రోజులు పోయాయి. ఇప్పుడు ఈ వ్యాధి అందరికీ సుపరిచితమే! ప్రపంచవ్యాప్తంగా ఇదే దుస్థితి. ఇందుకు ఎన్నో కారణాలు. ధూమపానం, మద్యపానం లాంటి దురలవాట్లకు తోడు, నాణ్యత లోపించిన కలుషిత ఆహారం, అస్తవ్యస్థ జీవనశైలులు, వాతావరణ కాలుష్యం క్యాన్సర్ ఉధృతిని పెంచుతున్నాయి. ఇవే కాకుండా గత యాభై ఏళ్లలో మన ఆయుష్షు క్రమేపీ పెరిగింది. సాధారణ జనాభా ఆయుష్షు పెరిగేకొద్దీ, శరీర కణాలు దెబ్బతినడం, మరమ్మతు సక్రమంగా జరగకపోవడం, వ్యాధినిరోధకశక్తి తగ్గడం లాంటి కారణాల వల్ల ఆరోగ్యకరమైన కణాలు క్యాన్సర్ కణాలుగా పరిణామం చెందే అవకాశాలు పెరుగుతాయి. దాంతో సగటు జీవితకాలం పెరిగే కొద్దీ క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతోంది. ఫలితంగా సర్వత్రా క్యాన్సర్ విపరీతంగా ప్రబలుతోంది. ఆయుష్షు పెరగకుండా ఆపలేం! కానీ దురలవాట్లకు దూరంగా ఉండడం, ఆరోగ్యకరమైన ఆహార, జీవనశైలులను అనుసరించడం, వాయు కాలుష్యాన్ని నివారించే జాగ్రత్తలు చేపట్టడం ద్వారా ఈ వ్యాధి నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

**ఈ వ్యాధి వంశపారంపర్యమా?**

కొన్ని రకాల ఫెమీలియల్ క్యాన్సర్లు మాత్రమే వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక తరం నుంచి ఇంకొక తరానికీ మార్పిడి అయ్యే జన్యువుల్లో లోపాలు ఏర్పడడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వంశపారంపర్యంగా సంక్రమిస్తాయి. రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, , గర్భాశయ క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, పొట్ట క్యాన్సర్ ఈ కోవకు చెందినవే! అలాగే ఒకే రకమైన క్యాన్సర్ కారకాలకు బహిర్గతమవడం వల్ల కూడా ఒకే ప్రాంతంలో ఎక్కువ మందికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇందుకొక ఉదాహరణ. అయితే వంశపారంపర్య క్యాన్సర్లకు అడ్డుకట్ట వేయాలంటే క్యాన్సర్ సోకిన వ్యక్తిలోని క్యాన్సర్ జన్యువును పరీక్షించాల్సి ఉంటుంది. పాజిటివ్ ఫలితం వస్తే, వాళ్ల పిల్లలకు ఆ జన్యువు సంక్రమించిందో లేదో పరీక్షించుకోవచ్చు. సంక్రమిస్తే, 25 ఏళ్ల వయసు నుంచే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలి. రొమ్ము క్యాన్సర్ విషయంలో మామోగ్రామ్‌తో పాటు ప్రతి ఆరు నెలలకూ ఎమ్మారై చేయించుకుంటూ ఉండాలి. ఒకవేళ క్యాన్సర్ సోకిన వ్యక్తి జన్యు పరీక్ష నెగిటివ్ ఫలితాన్నిచ్చిన పక్షంలో, వారి సంతానానికి కూడా జన్యు పరీక్ష చేసి, జన్యు ఉత్పరివర్తన లేదని నిర్ధారించుకోవాలి. ఈ కోవకు చెందినవాళ్లు 40 ఏళ్ల వయసు నుంచి క్రమం తప్పకుండా వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి.

**ఏ చికిత్స ప్రయోజనకరం?**

క్యాన్సర్ చికిత్సలో ఎంతో పురోగతి సాధించాం. ఎన్నో రకాల చికిత్సా ప్రత్యామ్నాయాలున్నాయి. దాంతో ఫలితాలు కూడా మెరుగై, మరణాలు తగ్గుముఖం పట్టాయి. అయితే క్యాన్సర్ చికిత్సలు రకం, స్వభావం, దశలను బట్టి మారుతూ ఉంటాయి. ఒకరికి మెరుగైన ఫలితాన్నిచ్చిన చికిత్స మరొకరికి ఫలితాన్నివ్వకపోవచ్చు. కాబట్టి సత్ఫలితాన్ని పొందడం కోసం వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు చికిత్సలను ఆశ్రయించవలసి వస్తుంది. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ అవసరమవుతుంది. కీమోథెరపీ, రేడియోథెరపీలు అవసరమవుతాయి. అయితే ఈ చికిత్సలు అందించే వైద్యులందరూ ఒకే చోట ఒక బృందంలా పని చేసే ఆస్పత్రిని ఎంచుకోవడం ఎంతో కీలకం. ఇలా సమగ్రమైన క్యాన్సర్ చికిత్సను అందించే ఆస్పత్రిని ఆశ్రయించగలిగితే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. అలాగే ఆ ఆస్పత్రిలో తాజా చికిత్సలు, సాంకేతికతలను అనుసరిస్తున్నారని నిర్ధారించుకోవాలి.

**క్యాన్సర్ మీద విజయం సాధ్యమా?**

క్యాన్సర్ బారిన పడినంత మాత్రాన జీవితం అక్కడితో అంతమైపోదు. ప్రస్తుతం ఎంతో అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి నిర్భయంగా క్యాన్సర్ చికిత్సకు సన్నద్ధం కావాలి. మరీ ముఖ్యంగా రెండు పడవల మీద కాళ్ల చందాన్ని అనుసరించకుండా, వైద్యుల బృందం సూచించే చికిత్సా ప్రణాళికకు కట్టుబడి, పూర్తి సహకారాన్ని అందించాలి. అన్నిటికంటే ముఖ్యంగా చికిత్సకు భయపడకుండా గుండె నిబ్బరంతో వ్యవహరించాలి. లేదంటే ఎంతటి సమర్థమైన చికిత్స అయినా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు.

**తిరగబెట్టకుండా ఏం చేయాలి?**

క్యాన్సర్ తిరగబెట్టడానికి ప్రధానంగా రెండు అంశాలు దోహదపడతాయి. రోగి, చికిత్సకు ఎంత బాగా కట్టుబడి ఉన్నారు? వైద్యులు చికిత్సను ఎంత మెరుగ్గా అందించగలిగారు? అనే అంశాల మీదే క్యాన్సర్ తిరగబెట్టే అవకాశాలు ఆధారపడి ఉంటాయి. అలాగే క్యాన్సర్ తత్వం, పరిణామం చెందే తీరుల మీద కూడా ఈ వ్యాధి తిరగబెట్టే అవకాశాలు ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్ కణితి బయాలజీ దూకుడుగా ఉంటే, ఆ వ్యాధి తిరగబెట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పదేళ్ల క్రితం క్యాన్సర్ తిరగబెట్టడానికి కారణాలు తెలుసుకునే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఇప్పుడు క్యాన్సర్ కణితి దూకుడు వెనకున్న కారణాన్ని కచ్చితంగా కనిపెట్టగలుగుతున్నారు.

ఎటువంటి జన్యు మార్పుల వల్ల, రోగనిరోధకశక్తిని కుంటుపరిచే ఎలాంటి అంశాల వల్ల కణితి దూకుడుగా ప్రవర్తిస్తోందో తెలుసుకోగలుగుతున్నారు. వీటికి తగ్గట్టు చికిత్సను అందించగలిగితే వ్యాధి తిరగబెట్టే అవకాశాలు తగ్గిపోతాయి. ఒకవేళ తిరగబెట్టినా, ఆయుష్షును పొడిగించే వీలు కలుగుతోంది. కాబట్టి క్యాన్సర్ తిరగబెట్టినంత మాత్రాన కంగారుపడిపోవలసిన అవసరం లేదు. వైద్యులను సంప్రతించి తగిన చికిత్స తీసుకుని పూర్తిగా కోలుకోవచ్చు.

**కోలుకున్న తర్వాత ఎలా మసలుకోవాలి?**

క్రమం తప్పక వైద్యులు సూచించిన పరీక్షలు చేయుంచుకుంటూ వైద్యుల పర్యవేక్షణలో మెలుగుతూ ఉండాలి. క్యాన్సర్ కారకాలకు, అలవాట్లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిస్తూ, అనుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. అలాగే రెడ్ మీట్, శుద్ధి చేసిన పదార్థాలు తినడం మానేసి, శరీరాన్ని వీలైనంత చురుగ్గా ఉంచుకోవాలి.

**ఈ లక్షణాల మీద కన్నేసి...**

క్యాన్సర్ సోకిన ప్రదేశం మీదే వ్యాధి లక్షణాలు ఆధారపడి ఉంటాయి. అయితే ఈ లక్షణాల కంటే ముందు శరీరంలో క్యాన్సర్ పెరుగుతోందని తెలిపే కొన్ని సూచనలు కూడా బయల్పడుతూ ఉంటాయి. అవేంటంటే...

# టీ జాలీని ఇలా శుభ్రం చేయాలి!



సాధారణంగా 'టీ'ని వడబోయడానికి స్టీల్ జాలీని వాడుతుంటాం. కొన్ని రోజుల తరవాత ఇది నల్లగా మారుతుంటుంది. దీనిని అలాగే వాడడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. అలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో జాలీని కొత్తదానిలా మార్చేయవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం!

ఒక గిన్నెలో ఒక గ్లాసు వేడినీళ్లు పోయాలి. ఇందులో రెండు చెంచాల వెనిగర్ లేదా బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో టీ జాలీని మునిగేలా ఉంచాలి. అరగంట తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ పూర్తిగా శుభ్రమవుతుంది.టీ జాలీని ముందుగా నిమ్మచెక్కతో రుద్దాలి. పది నిమిషాల తరవాత పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ పట్టించి తోమితే జాలీ తెల్లగా మెరుస్తుంది.ఒక గిన్నెలో కొన్ని వేడి నీళ్లు పోయాలి. ఒక చెంచా బేకింగ్ పౌడర్, ఒక చెంచాడు పాత్రలు కడిగే లిక్విడ్ సోప్ వేసి బాగా కలపాలి. ఈ నీళ్లలో జాలీని ముంచి పదిహేను నిమిషాలు నానబెట్టాలి. తరవాత బ్రష్‌తో రుద్ది కడిగితే జాలీ కొత్తదానిలా మెరుస్తుంది.టీ వడబోసిన తరవాత వెంటనే జాలీని పంపు నీళ్ల ధార కింద పెట్టి శుభ్రం చేయాలి. దీనివల్ల జాలీ ఎక్కువకాలం మన్నుతుంది.స్టవ్‌ను వెలిగించి బర్నర్ మీద జాలీని ఉంచి వేడి చేయాలి. దీనివల్ల జాలీలో ఇరుక్కున్న టీ పొడి అవశేషాలన్నీ కాలి రాలిపోతాయి. చల్లారిన తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే జాలీ శుభ్రపడుతుంది.ఒక గిన్నెలో రెండు చెంచాల బేకింగ్ పౌడర్ వేసి ఒక చెంచా నీళ్లు చిలకరిస్తూ బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జాలీ అంతటా పట్టించాలి. టూత్ బ్రష్‌తో రుద్ది ఆరనివ్వాలి. తరవాత జాలీ మీద రెండు చెంచాల వెనిగర్‌ను చల్లాలి. అయిదు నిమిషాల తరవాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే జాలీ తెల్లగా మెరుస్తుంది.

# పారేయక్కర్లేదు మళ్లీ వాడుకోవచ్చు!



మహిళలు తరచూ తేలికపాటి మేకప్ వేసుకుంటూ ఉంటారు. ఒక్కోసారి లిప్‌స్టిక్ విరిగిపోతుంటుంది. నెయిల్ పాలిష్ లాంటివి పొడారిపోతుంటాయి. కొన్ని చిట్కాలతో వీటిని సరిచేసి చక్కగా ఉపయోగించుకోవచ్చు. ఆ వివరాలు...

**మస్కారా:** కళ్లకు మస్కారా వేసుకునేటప్పుడు బాటిల్‌ను తెరచి ఉంచాల్సి వస్తుంది. ఆ కారణంగా మస్కారా తేమను కోల్పోయి గట్టిపడుతుంది. అలాంటప్పుడు మస్కారా బాటిల్‌లో మూడు చుక్కల బాదం నూనె వేసి కలపాలి. రెండు గంటల తరవాత చిక్కని ద్రవంలా మారి మస్కారా వేసుకోవడానికి అనువుగా ఉంటుంది.

**నెయిల్ పాలిష్:** సీసా మూత ఎంత గట్టిగా బిగించినప్పటికీ నెయిల్ పాలిష్ తడారిపోయి గట్టిపడుతుంటుంది. అలాంటప్పుడు సీసాలో నాలుగు చుక్కల నెయిల్ పాలిష్ రిమూవర్ వేసి కలపాలి. అయిదు నిమిషాల తరవాత నెయిల్ పాలిష్ ద్రవరూపంలోకి వచ్చి కొత్తదానిలా మెరుస్తుంది.

**కాంపాక్ట్ పౌడర్:** కాంపాక్ట్ పౌడర్‌ను కొంతకాలం వాడిన తరవాత పొడిబారి బాక్స్‌లోనే ముక్కలుగా విరిగిపోతుంటుంది. వీటి మీద కొద్దిగా రబ్బింగ్ ఆల్కహాల్ రాసి దగ్గరగా చేరిస్తే చాలు. అయిదు నిమిషాల్లో ముక్కలన్నీ చక్కగా అతుక్కుంటాయి. కాంపాక్ట్ మృదువుగా మారి పఫ్‌తో అద్దడానికి వీలుగా తయారవుతుంది.

**లిప్‌స్టిక్:** లిప్‌స్టిక్ తేమను కోల్పోయి పూర్తిగా పొడిబారి రంగు మారితే దానిని అయిదు నిమిషాలు వేడినీటిలో ఉంచాలి. లిప్‌స్టిక్ మృదువుగా అవడమే కాకుండా దాని రంగు తిరిగి వస్తుంది. లిప్‌స్టిక్ విరిగితే పది నిమిషాలు ఫ్రిజ్‌లో ఉంచాలి. విరిగిన భాగాలు అతుక్కుని మళ్లీ ఉపయోగించు కోవడానికి వీలుగా మారుతుంది.

# మునగాకు మహిమ

మునగాకుతో ఒరిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఆ ఆకును వంటల్లో ఎలా వినియోగించుకోవాలో తెలుసుకుందాం!

మునగాకు మహిమహెర్బల్ టీ: తులసి, అల్లం, మిరియాలు.. వేటితో టీ కాచుకున్నా దాన్లో కాస్త మునగాకు పొడి వేసుకుంటే, ఆ ఆకులోని పోషకాలను పొందవచ్చు. అయితే ఇలా తయారుచేసుకునే టీలో పాలు కలుపుకోకూడదు.

స్మూదీలు, మిల్క్‌షేక్స్: స్మూదీలు, మిల్క్‌షేక్స్‌లో కలుపుకుని తాగడం కోసం ఒక కప్పు పాలు, అరటి పండ్లు, యాపిల్ ముక్కలు, ఒక టీస్పూను మోరింగ పొడిని కలిపి బ్లెండ్ చేసుకోవాలి.

**పరాఠా, రోటీలు:** పరాఠా, రోటీల తయారీ కోసం సిద్ధం చేసుకునే గోధుమ పిండిలో ఒకట్రెండు టీస్పూన్ల మోరింగ పొడి కలుపుకోవచ్చు. రుచి కోసం నిమ్మరసం, ఉప్పు, కొద్దిగా కారం కూడా కలుపుకోవచ్చు.

సూప్స్, పప్పులు: సూప్ తయారుచేసుకునేటప్పుడు ఒక టీస్పూన్ మోరింగ పొడి జోడించవచ్చు. ఏ పప్పు వండుకున్నా మోరింగ పొడితో కలిపి వండుకోవచ్చు. వీటి రుచిని పెంచడం కోసం అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు జోడించుకోవచ్చు.

పెరుగులోజీలకర్ర పొడి, కీరా, క్యారట్ ముక్కలు, ఉప్పు, ఒక టీస్పూను మోరింగ పొడి పెరుగుకు జోడించి పెరుగు పచ్చడిలా వాడుకోవచ్చు.బిరియానీ, పాస్తాపాస్తా సాస్‌లో మోరింగ పొడి కలుపుకోవచ్చు. బిరియానీ వండేటప్పుడు, బియ్యంతో పాటు మోరింగ పొడి జోడించుకోవచ్చు.





# సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025 ట్రోఫీ చేజారినట్టే!

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్‌పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం ఛేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేకపోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలిసారి కావొచ్చు. ఈసారి



టాపార్డర్లు చేతులెత్తేయకుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22లి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా ఛేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్ధ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపోయాయి. అనంతరం ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోతుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.

# థర్డ్ అంపైర్‌పై నెటిజన్ల ఫైర్..

హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఒక క్యాచ్ పై కాంట్రోవర్సీ నెలకొంది. గుజరాత్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ ఇచ్చిన క్యాచ్ ను అనికేత్ వర్మ అందుకోవడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. వాషింగ్టన్ ఔట్ కాదని, బంతి నేలను తాకిందని నెటిజన్లు ఆక్షేపిస్తున్నారు. థర్డ్ అంపైర్ ఓవర్ స్మార్ట్ కారణంగా వాషీ.. మెయిడిన్ ఐపీఎల్ ఫిఫ్టీ చేసే అవకాశం కోల్పోయాడని సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ పై 7 వికెట్లతో గుజరాత్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (34 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్ కెరీర్ బెస్ట్ ఫిగర్స్ తో సత్తా చాటాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (43 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. కీలకదశలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ ను ఆడాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (2/28)తో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో 14వ ఓవర్లో కాంట్రవర్సీ క్యాచ్ ను అనికతే అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో నాలుగో నెంబర్లో బ్యాటింగ్ కు దిగిన వాషింగ్టన్ అద్భుతంగా ఆడాడు. పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన ఈ పిచ్ పై ధనాధన్ ఆటతీరుతో వాషి రెచ్చిపోయాడు. తను ఆడిన ఇన్నింగ్స్ తోనే టైటాన్స్ విజయం సాధించించి అనడంలో ఎలాంటి సందేహం లేదు. గిల్ హాఫ్ సెంచరీ బాదినా, గెలుపుకు బాట వేసిన క్రెడిట్ మాత్రం వాషికే దక్కుతుంది. ఇక మ్యాచ్ 14వ ఓవర్ వేసిన షమీ.. బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిన వేయగా, వాషి దాన్ని స్వీపర్ కవర్ వైపు ఆడాడు. అక్కడే పొంచి ఉన్న అనికేత్ ముందుకు



అద్భుతంగా డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. అయితే దీనిపై అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ ను సంప్రదించారు. పలుమార్లు రీప్లేలు చూసిన అంపైర్.. బంతి నేలను తాకలేదని, క్యాచ్ అందుకునేటప్పుడు బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని తీర్మాణించి క్యాచౌట్ గా ప్రకటించాడు. సరైన ఎవిడెన్స్ లేకుండానే వాషిని థర్డ్ అంపైర్ నితీన్ మీనన్ ఔట్ గా ప్రకటించాడని నెటిజన్లు ఫైరవుతున్నారు. టీవీల్లో రీప్లేలో బంతి నేలకు తాకినట్లు కొన్నియాంగిల్లలో కనిపించిందని, బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్ ను నాటౌట్ గా ప్రకటిస్తే బాగుండేదని చురకలు అంటించారు. థర్డ్ అంపైర్ అసమర్థత కారణంగా వాషి. ఐపీఎల్లో తన తొలి ఫిఫ్టీని చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడని దుయ్యబట్టారు. తాజా ఫలితంలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో గుజరాత్ రెండో స్థానంలో నిలవగా, సన్ రైజర్స్ పదో స్థానానికి మరింత లోతుగా దిగజారింది.

## నోట్‌బుక్ సంబరాలపై కాంట్రవర్సీ!

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ రాఠి ఈ ఐపీఎల్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడగా, అందులో రెండుసార్లు జరిమానాకు గురయ్యాడు. వరుసగా పంజాబ్, ముంబయితో మ్యాచ్‌ల్లో అతడు వికెట్ తీసిన తర్వాత నోట్‌బుక్ సంబరాలు చేసుకోవడం కాంట్రవర్సీ అయ్యింది. అతడు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించాడని భావించిన అడ్వైజరీ కమిటీ తొలిసారి 25శాతం, రెండోసారి 50శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించింది. అయితే ఇలా సంబరాలు చేసుకోవడంపై దిగ్వేశ్ స్పందిస్తూ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మంగళవారం లఖ్‌నవూ తలపడనుంది. ఈక్రమంలో రిషభ్ పంత్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్‌తో కలిసి రాఠి సంభాషణ వీడియోను కేకేఆర్ షేర్ చేసింది. ఇందులో దిగ్వేశ్ రాఠి తన సంబరాలపై వచ్చిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. బౌలింగ్‌లో తన మార్గదర్శి సునీల్ నరైన్ అని ఇప్పటికే దిగ్వేశ్ రాఠి వెల్లడించింది. సునీల్ నరైన్‌కు దిగ్వేశ్ రాఠిని నికోలస్ పూరన్ పరిచయం చేశాడు. అనంతరం పూరన్ మాట్లాడుతూ 'ఇప్పుడు నాకొక విషయం చెప్పాలి. అతడు (నరైన్) సంబరాలు చేసుకోడు. మరి నువ్వు ఎందుకు చేసుకుంటున్నావు?' అని అడిగాడు.


# కోల్‌కతాపై లఖ్‌నవూ విజయం

## 4 పరుగుల తేడాతో గెలుపు

ఐపీఎల్ 18వ సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని



ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. నైట్‌రైడర్స్ ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) శుభారంభం చేసినా ఆ తర్వాత ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సలు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సలతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సలతో 87 నాటౌట్) పరుగుల సునామీ సృష్టించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్సలు కొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. టైట్ బౌలింగ్‌ను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్సలు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్లు కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.



## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌కు ముందు 13 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు విరాట్ కోహ్లీ 17 పరుగుల దూరంలో నిలిచాడు. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్‌లో చివరి రెండు బంతులను కోహ్లీ బౌండరీలు బాది 13వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న ఐదో బ్యాటర్‌గా నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు క్రిస్ గేల్ 381 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. విరాట్ కోహ్లీ 386వ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డ్ అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో క్రిస్ గేల్(14562) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలెక్స్ హేల్స్ (13610), షోయబ్ మాలిక్ (13557), కీరన్ పోలార్డ్(13537), విరాట్ కోహ్లీ కంటే ముందున్నారు.



# LENIN పవర్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్ విడుదల

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.
అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటి ంచారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్.

టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని... స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్ లో రివీల్ అయింది.
టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగు కూడా ఆడియన్స్ ని కట్టిపడేసింది. "పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది`` అని రాయలసీమ స్లాంగ్‌లో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. సినిమాలో ఎమోషన్ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పకనే చెప్పింది. యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్‌కి ఉండాల్సిన పక్కా డైలాగులు ఉన్నాయనే ఫీల్‌ని క్రియేట్ చేసింది. అఖిల్ రాయలసీమ స్లాంగ్‌ను అద్భుతంగా అర్థం చేసుకుని పట్టుకోగలిగారు. ఆయన వాయిస్ మోడ్యూలేషన్ పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. విజువల్స్, టోన్... ప్రతిదీ టైటిల్ గ్లింప్స్ కి బలం చేకూర్చేలా ఉంది.

"ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు`` అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్. లెనిన్‌లో ప్రేమకున్న ప్రాధాన్యతను సంపూర్ణంగా చెప్పే ట్యాగ్ లైన్ ఇది. రా ఎమోషన్స్ ఎలా ఉండబోతున్నాయో ఉప్పందించేసింది. సినిమాటోగ్రాఫర్ నవీన్ కుమార్ విజువల్స్ కి ప్రత్యేక అభినందనలు అందుతున్నాయి. ఇంటెన్స్ ఉన్న సన్నివేశాలను తమన్ తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో మరో రేంజ్‌కి తీసుకెళ్లారు. ఎడిటర్ నవీన్ నూలీ షార్ప్ కట్స్ ఎలా ఉంటాయో గ్లింప్స్ చెప్పకనే చెప్పేసింది. మురళీ కిశోర్ అబ్బూరు విజన్‌ని ఫ్యాన్స్ కి చేర్చడానికి టెక్నీషియన్లందరూ పర్ఫెక్ట్ గా కుదిరారు. అద్భుతమైన విజువల్స్, ఎక్స్ ట్రార్డినరీ ప్రొడక్షన్ వేల్యూస్ కలగలిసి ఫ్యాన్స్ కి నెవర్ బిఫోర్ విజువల్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడం గ్యారంటీ.
ఒళ్లు గగుర్పొడిచేలా సాగింది లెనిన్ టైటిల్ గ్లింప్స్. పవర్‌ఫుల్ ఎంటర్టైనర్ కి సంబంధించి ప్రతి చిన్న విషయాన్నీ అర్జంటుగా తెలుసుకోవాలన్న క్యూరియాసిటీ కలిగించింది గ్లింప్స్. లెనిన్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే ప్రకటిస్తామంటున్నారు ప్రొడ్యూసర్లు.



# 'అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే ఏప్రిల్ 9న రిలీజ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'అర్జున్ S/O వైజయంతి' టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.

మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. 'అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్ 'ముచ్చటగా బంధాలే' సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్ లో సాంగ్ ని లాంచ్ చేయనున్నారు. మదర్ అండ్ సన్ బాడింగ్ ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది.ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# నెటిజన్ల విమర్శలను తిప్పికొట్టిన నటి

ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు-కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు- మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు



కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటు-గానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది. మాళవిక గతంలో కూడా నెటిజన్స్‌కి గట్టిగానే బదులిచ్చింది. తనపై ఎవరైన నెగెటివ్ కామెంట్ చేస్తే అస్సలు ఊరుకోదు. ఈ అమ్మడి కెరియర్ ఇప్పుడు మంచి జోష్‌లో ఉంది. తెలుగు, తమిళంలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తుంది. ఇక 'హృదయపూర్వం' సినిమా విషయానికి వస్తే, దీనికి సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది 'తంగలాన్', 'యుద్ర' సినిమాలతో ప్రేక్షకులను అలరించిన మాళవిక మోహనన్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'సర్దార్ 2' వంటి క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది.

# ఏప్రిల్ 11న రాబోతోన్న 'చెరసాల' అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా ఉంటుంది



ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కథ్రి అంజమ్మ సమర్పణలో కథ్రి అంజమ్మ, షికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం 'చెరసాల'. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూ .. 'మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు.హీరో శ్రీజిత్ మాట్లాడుతూ .. 'చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రం మీద నాలుగేళ్లు ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు.
నేను కన్నడలో ఇది వరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు. హీరోయిన్ నిష్కల మాట్లాడుతూ .. 'నాకు చెరసాల చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఇది నాకు తెలుగులో తొలి చిత్రం. ఇందులో నేను ప్రియ అనే అద్భుతమైన పాత్రను పోషించాను. ఇంత మంచి సినిమాలో పని చేయడం ఆనందంగా ఉంది. డైరెక్టర్ రామ్ ప్రకాష్ గారు సినిమాను అద్భుతంగా మలిచారు. మేం కష్టపడి, ఇష్టపడి సినిమాను చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని భావిస్తున్నాను. ఏప్రిల్ 11న మా సినిమా రాబోతోంది.
అందరూ చూడండి' అని అన్నారు.నటి రమ్య మాట్లాడుతూ .. 'చెరసాల సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. మా చిత్రం ఏప్రిల్ 11న రాబోతోంది.
ఈ మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. కథా రచయిత ఫణీంద్ర భరద్వాజ్ మాట్లాడుతూ .. 'చెరసాల చిత్రం అద్భుతంగా వచ్చింది. ప్రతీ ఒక్కరూ చక్కగా నటించారు. ఓ అమ్మాయి తన భర్త కోసం, మాంగళ్యాన్ని కాపాడుకునేందుకు పడే తపనే ఈ కథ. ఈ చిత్రం అందరికీ నచ్చేలా ఉంటుంది' అని అన్నారు.
ఎడిటర్ భాను నాగ్ మాట్లాడుతూ .. 'నాకు దర్శకుడితో ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఈ చెరసాల చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఏప్రిల్ 11న థియేటర్‌కు వచ్చి మా అందరినీ ప్రేక్షకదేవుళ్లు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.



# ఇండియన్ సినిమాలో మరో కొత్త అధ్యాయం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మక సన్‌పిక్చర్ భారీ చిత్రం

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండియన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు.

ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు); పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్; మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్ A22 x A6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది. సంచలన దర్శకుడు అట్లీ తొలిసారిగా తెలుగులో రూపొందిస్తున్న అంతర్జాతీయ పాన్ ఇండియా సినిమా ఇది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ సంవత్సరం చివర్లో ప్రారంభమవుతుందని వెల్లడించారు. నటీనటులు, సాంకేతిక బృందం మరియు విడుదల తేదీ వంటి వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సినిమా గురించి మరిన్ని అప్‌డేట్స్ కోసం వేచి ఉండండి. చరిత్ర నిర్మించబడబోతోంది.

# 'డియర్ ఉమ' టీజర్.. ఏప్రిల్ 18న చిత్రం విడుదల

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు ఇప్పటికే అంచనాల్ని పెంచేశాయి. తాజాగా డియర్ ఉమ టీజర్‌ను రిలీజ్ చేశారు. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన శివ నిర్వాణ చిత్రయూనిట్‌ను అభినందించారు. టీజర్ ఎంతో బాగుందని, ప్రేమతో పాటుగా అంతర్లీనంగా మంచి సందేశాన్నిచ్చే ఫీల్ గుడ్ ఎంటర్టైనర్‌లా ఉండబోతోందని అన్నారు. 'గుడిలో దేవుడి వద్ద చేసే ప్రార్థనల కన్నా.. హాస్పిటల్‌లో నాలుగు గోడల మధ్య చేసే ప్రార్థనేలా ఎక్కువ' అంటూ ప్రారంభమైన టీజర్‌లో, 'రెండు జీవితాలు.. రెండు ప్రపంచాలు.. రెండు భావోద్వేగాలు.. ఇద్దరి ప్రేమలు.. ఒక హృదయం.. ఒక యుద్ధం', 'పేషెంట్స్‌కి, డాక్టర్లకు మధ్య మీలాంటి కమిషన్స్ ఏజెన్సీ, బ్రోకర్లు ఉండకూడదు సర్.. దీని కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను' అనే డైలాగ్స్ ఎంతో ఎమోషనల్‌గా అనిపించాయి. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమతో పాటుగా ఇందులో సమాజాన్ని మేల్కొలిపే చక్కటి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థం అవుతోంది.
హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇక ఏప్రిల్ 18న ఈ మూవీని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756